అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 01 జనవరి 2024 పేజీలు : 04

జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

- జిల్లాను అభివృద్ధి బాటలో నడిపించాలి - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం కలెక్టరేట్, డిసెంబర్ 31

ప్రభాతవార్త

జిల్లా ప్రజలకు కలెక్టర్ ఎం.గౌతమి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. 2023లో ఎదురైన చేదు జ్ఞాపకాలను చెరిపివేసి 2024 నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ప్రతి ఒక్కరి ఆకాంక్షలు నెరవేరాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరంలో ప్రజలు అందరూ తమ తోటి వారితో సామరస్యంగా, స్నేహభావంతో మెలగాలని ప్రజలందరూ ఆయురారోగ్యాలు సకల సంపదలు కలగాలని ఆకాంక్షించారు. జనవరి 1వతేదీ ఉదయం 9.30 గంటల నుండి 12.30 గంటల వరకు కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో జిల్లా కలెక్టర్ అందుబాటులో వుండనున్నారు.

జిల్లాను అభివృద్ధి బాటలో నడిపించాలి : జిల్లా అధికార యంత్రాంగం 2023లో తమకు ఎదరైన సవాళ్లను అధిగమించి నూతన సంవత్సరంలో జిల్లాను అభివృద్ధిబాటలో నడిపించేందుకు తమ వంతు కృషి చేయాలన్నారు. తప్పులను సరిదిద్దడానికి సరైన పని చేయడానికి, లక్ష్యాన్ని సాధించడానికి కొత్త సంవత్సరం మరో అవకాశాన్ని ఇస్తుందని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. నూతన ఏడాదిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువచేయాలన్నారు. ఈ ఏడాది కొత్తగా వైఎస్ఆర్ పెన్షన్ కానుకపథకం కింద 30 వేల లబ్దిని లబ్దిదారులకు అందించడం, వైఎస్ఆర్ ఆసరా, వైఎస్ఆర్ చేయూత పథకం, వైఎస్ఆర్ ఆరోగ్య సురక్ష కింద రెండవ దశ కార్యక్రమం నిర్వహణ, ఆడుదాం ఆంధ్ర, ఇతర అన్ని రకాల సంక్షేమ పథకాలను అర్హులైన లబ్దిదారులకు అందించేందుకు అధికారులు తమ వంతు కృషి చేయాలని సూచించారు. జిల్లా ప్రజలంతా ఉప్పొంగిన ఉత్సాహంతో కొత్త ఏడాదికి స్వాగతం పలకాలన్నారు. నూతన సంవత్సర వేడుకల్లో ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లా ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు.

ఆశల పల్లకిలో నేతలు

- ఎన్నికల్లో తలపడేందుకు పోటాపోటీగా ప్రయత్నాలు - పలు స్థానాల్లో టికెట్లపై వీడని టెన్షన్ - కొత్త సంవత్సరం 2024పై గంపెడు ఆశలు - పొత్తుల్లో అనంతపురం, ధర్మవరం, కళ్యాణదుర్గం స్థానాలను ఎత్తుకెళ్తారేమోనని టిడిపి అభ్యర్థుల్లో ఆందోళన - వైసీపీలో వీడని టికెట్ల పంచాయితీ

అనంతపురం, డిసెంబర్ 31 ప్రభాతవార్త బ్యూరో

2023 సంవత్సరంకు గుడ్‌బాయ్ 2024 సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల నేతల్లో ముఖ్యంగా నేతలు, అభ్యర్థులు ఆశల పల్లకిలో తేలియాడుతున్నారు. టికెట్లు సంపాదించుకుని ఎన్నికల గోదాములో దిగేందుకు నువ్వా నేనా అంటూ తలపడేందుకు సిద్ధమవుతున్నారు. ప్రధానంగా వైసీపీ, టిడిపి పార్టీల్లో టికెట్లకు డిమాండ్ ఎక్కువగా ఉంది. కొత్త సంవత్సరంలో తమకు కలిసి రావాలని టికెట్లు సాధించుకుని ఎన్నికల్లో విజయం సాధించుకుని అభ్యర్థులు కొత్త సంవత్సరంపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఎవరి ఆశలు ఏ మేరకు నెరవేరుతాయో.. ప్రజా నిర్ణయం.. ఆయా పార్టీల అభ్యర్థుల ఎంపికపై ఆధారపడి ఉంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో వివిధ రాజకీయ పార్టీల తరుపున ప్రధానంగా టికెట్లు ఆశిస్తున్న వారు, తమకు టికెట్లు ఖరారైన వారి వివరాలను పరిశీలిద్దాం..

అనంతపురం జిల్లాలో తెలుగుదేశం పార్టీ విషయానికి వస్తే తాడిపత్రి శాసనసభ స్థానానికి టిడిపి టికెట్టు నియోజకవర్గ ఇన్‌చార్జ్ జెసి అస్మిత్‌రెడ్డి దాదాపు ఖరారైనట్లే. గుంతకల్లు శాసనసభ స్థానానికి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ జితేంద్రగౌడ్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఈ స్థానంలో టిడిపి నాయకులు వెంకటశివుడు యాదవ్, పెరుమాళ్ల జీవానందరెడ్డి, సిని నటుడు రాజ్‌కుమార్ పేర్లు కూడా వినిపిస్తున్నారు. శింగనమల అసెంబ్లీ స్థానానికి ఎవరి పేరు ఇంకా ఖరారు కాలేదు. పార్టీ పరిశీలనలో ఎంఎస్.రాజు, బండారు శ్రావణిశ్రీ, మాజీ మంత్రి డాక్టర్ శైలజానాథ్, రిటైర్డ్ జడ్జి పేరులు ప్రముఖంగా వినిపిస్తోంది. అనంతపురం అర్బన్‌స్థానానికి టిడిపి తరుపున మిగతా 3 లో...

ఎన్నికల ముందే జెండాను పీకేసిన జగన్

- నవరత్నాల పేరుతో నిట్టనిలువు దోపిడి
- బాబాయ్ వివేక్ హత్య నింధితులకు కొమ్ముకాస్తున్న జగన్
- వైకాపా ప్రభుత్వ తీరును మైనార్టీలు ఆలోచించాలి
- వైకాపా సర్కారుపై ధ్వజమెత్తిన టిడిపి నియోజకవర్గ కందికుంట

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్

కదిరి, డిసెంబర్ 31 ప్రభాతవార్త

ప్రజల్లో వ్యక్తం అవుతున్న వ్యతిరేకతను చూసి ఎన్నికల ముందే జగన్‌మోహన్‌రెడ్డి జెండాను పీకేస్తున్నారని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ వైకాపా సర్కారుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆదివారం పట్టణంలో ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. నవరత్నాల పేరుతో వైకాపా ప్రభుత్వం నిట్టనిలువు దోపడి చేస్తోందని ఆరోపణలు గుప్పించారు. గత సార్వత్రిక ఎన్నికల ముందు పాదయాత్రలో కనపడిన వారందరినీ ఆత్మీయంగా పలకరించిన జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత అసలైన నిజస్వరూపం చూపిస్తూ అన్ని వర్గాల ప్రజలను నిండా ముంచేశారని విమర్శించారు. నాలుగున్నర సంవత్సరాల వైకాపా పాలనలో ఇచ్చిన హామీలను తుంగలోకి తొక్కి పైశాచిక ఆనందం పొందుతున్నారని తెలిపారు. నవరత్నాలు పేరుతో జగన్ దోపిడికి తెరలేపాడని ఈ సందర్భంగా ఆయన విమర్శించారు. నవరత్నాలు కాదని నవమోసాలని ఆ పథకాలు రంగు రాళ్లుగా మిగిలిపోయాయని హామీలు మాత్రం అమలు కాలేదన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నుంచి స్థానిక ప్రజా ప్రతినిధి వరకు చంద్రబాబుపై లేనిపోని అబాండాలు మోపి అపోహలను సృష్టించి మిగతా 2 లో...

వార్త జాతీయ దినపత్రిక న్యూ ఇయర్ క్యాలెండర్స్ ఆవిష్కరిస్తున్న నేతలు

వార్త జాతీయ దినపత్రిక న్యూ ఇయర్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యాలు

అనంతపురం, డిసెంబర్ 31 ప్రభాతవార్త బ్యూరో

వార్త జాతీయ దినపత్రిక నూతన సంవత్సరం 2024 సంవత్సరానికి సంబంధించి క్యాలెండర్స్‌ను ఆదివారం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, మాజీ మంత్రి పరిటాల సునీత, ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ వేరువేరుగా ఆవిష్కరించారు. కొత్త ఆశలతో మీ ముందుకు వస్తున్న 2024 సంవత్సరం అందరూ అందరి ఆశీస్సులు ఆకాంక్షలు నెరవేర్చాలని, ప్రజలందరికీ, అధికారులకు అనధికారులకు వారు ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజా సమస్యలపై స్పందిస్తూ వార్త జాతీయ దినపత్రిక మరింత అభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో వార్త మేనేజర్ బి.మధుసూధన్, వార్త బ్యూరో ఇన్‌చార్జ్ ఆర్.బోగేశ్వర్‌రెడ్డి, వార్త దినపత్రిక యాడ్స్ ఇన్‌చార్జ్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

2024 నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి

- జిల్లాను అభివృద్ధి బాటలో నడిపించాలి - ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలి - జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు

పుట్టపర్తి, డిసెంబర్ 31 ప్రభాతవార్త

ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు. 2023 సంవత్సరంలో ఎదరైన చేదు జ్ఞాపకాలను చెరిపివేసి 2024 నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి, ప్రతి ఒక్కరి ఆకాంక్షలు నెరవేరాలని నూతన సంవత్సరంలో ప్రజలు అందరూ తమతోటివారితో సామరస్యంగా, స్నేహభావంతో మెలగాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సకల సంపదలు కలగాలని కోరుచున్నానని కలెక్టర్ అరుణ్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అధికార యంత్రాంగం 2023లో తమకు ఎదరైన సవాళ్లను అధజగమించి నూతన సంవత్సరంలో జిల్లాను అభివృద్ధిబాటలో నడిపించేందుకు తమ వంతు కృషి చేయాలి. తప్పులను సరిదిద్దడానికి, సరైన పని చేయడానికి లక్ష్యాన్ని సాధజంచడానికి కొత్త సంవత్సరం మరో అవకాశాన్ని ఇస్తుంది. నూతన ఏడాదిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువతో, ఈ ఏడాది కొత్తగా వైఎస్ఆర్ పెన్షన్‌క ఆనుక పథకం కింద రూ.3వేలు లబ్దిని లబ్దిదారులకు అందించడం, వైఎస్ఆర్ ఆసరా, వైఎస్ఆర్ చేయూత పథకం, వైఎష్ఆర్ ఆరోగ్య సురక్ష కింద రెండవ దశ కార్యక్రమం నిర్వహణ, ఆడుదాం ఆంధ్ర ఇతర అన్ని రకాల సంక్షేమ పథకాలను అర్హులైన లబ్దిదారులకు అందించేందుకు అధికారులు తమ వంతు కృషి చేయాలని, జిల్లా ప్రజలంతా ఉప్పొంగిన ఉత్సాహంతో కొత్త ఏడాదికి స్వాగిస్తూ నూతన సంవత్సర వేడుకల్లో ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతూ జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా జనవరి 1తేది సోమవారం ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పుట్టపర్తి కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అందుబాటులో ఉండనున్నట్లు కలెక్టర్ తెలియజేశారు.

40ఏళ్ళ చరిత్ర కలిగిన పార్టీని వంద కోట్లు పెట్టి కొంటావా..

- మేము 2009, 2019లో ఓడిస్తే.. 2014లో ఎలా గెలిచావ్
- నమ్ముకున్న వారిని నట్టేట ముంచి పార్టీని విడిచి బయటికి వెళ్లావు..
- మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణకు పరిటాల శ్రీ రామ్ స్ట్రాంగ్ కౌంటర్

మాట్లాడుతున్న ధర్మవరం ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్

అనంతపురం, డిసెంబర్ 31 ప్రభాతవార్త బ్యూరో

40 ఏళ్ల చిత్ర కలిగిన పార్టీని.. దేశంలోనే ఒక సీనియర్‌నాయకుడు, మచ్చలేని వ్యక్తి నడుపుతున్న పార్టీని వంద కోట్లు పెట్టి కొంటావా.. నీ అహంకారాన్ని తగ్గించుకో.. ఇదే ధర్మవరం మాజీ ఎమ్మెల్యే వరదాపురంసూర్యనారాయణకు ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ ఇచ్చిన స్ట్రాంగ్ కౌంటర్. అన్ని తెగించే ధర్మవరం వచ్చాను.. నీ ఉడుత ఊపులకు భయపడనంటూ వార్నింగ్ ఇచ్చారు. రెండు రోజుల క్రితం పరిటాల కుటుంబం పైన వరదాపురం సూర్యనారాయణ చేసిన వ్యాఖ్యల మీద శ్రీరామ్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ధర్మవరంలోని తన స్వగృహంలో మీడియాతో మాట్లాడుతూ.. ముందు ధర్మవరంలోకి రావాలన్నా.. టీడీపీ గురించి మాట్లాడాలన్నా సూరి క్షమాపణ చెప్పి రావాలన్నారు. కష్ట కాలంలో నమ్ముకున్న జనాన్ని, కార్యకర్తలను నడిరోడ్డులో వదిలేసి వెళ్లిపోయి.. ఇప్పుడు వచ్చి షోలు చేస్తున్నావంటూ ఫైర్ అయ్యారు. నిన్ను నమ్ముకుని ప్రాణాలు ఫణంగా పెట్టి పని చేసిన వారంతా తీవ్ర కష్టాల్లో ఉంటే ఆ రోజు అధినేత చంద్రబాబు ఆదేశాలతో నేను ధర్మవరంలో అడుగు పెట్టానన్నారు. ఆ రోజు నేను టిడిపి అని చెప్పాలంటే భయపడే పరిస్థితి.. జెండా బయటపెట్టాలంటే వణికి పోయే పరిస్థితి ఉండేదన్నారు. దీనికంతటికీ కారణం నువ్వు కాదా అంటూ నిలదీశారు. ఆ రోజు నుంచి పార్టీ నుంచి వెళ్లిపోతున్న వారిని ఒప్పించి.. వారిలో దైర్యంనింపి నిలబెట్టానని, ఈ రోజు వాడవాడలా పార్టీని జెండా రెపరెపలాడిస్తున్నారన్నారు. ఎక్కడో కోటల్లో ఉన్న ఎమ్మెల్యేను నిత్యం జనం మధ్య తిప్పించే పరిస్థితికి తీసుకొచ్చామన్నారు. మరీ ముఖ్యంగా ఆరోజు నువ్వు వెళ్లిపోయిన విషయం కంటే.. ఎమ్మెల్యేకి నీ స్వార్థం కోసం కప్పం కట్టిన విషయం కార్యకర్తల్ని చాలా బాధజంచిందన్నారు. స్వయంగా ఎమ్మెల్యే కేతిరెడ్డి ఇందుకు సంబంధించిన ఆధారాలు కూడా ఉన్నాయని చెప్పిన విషయం మర్చిపోయావా అంటూ ప్రశ్నించారు. నీ వలనే చాలామంది పార్టీకి దూరమయ్యారని, ఆరోజు నీకు పార్టీపై ప్రేమ ఉంటే ఎందుకు ఆపలేదని ప్రశ్నించారు. గతంలో మాజీ మంత్రి శంకర్‌నారాయణ కానీ, జనసేన నేత మధుసూధన్‌రెడ్డి కానీ పార్టీ విడిచిపెట్టి పోయింది నీవలనే కాదా అంటూ నిలదీశారు. మేము నీకు వ్యతిరేకంగా పనిచేశామని, అందుకే 2009, 2019లో ఓడిపోయానని చెబుతున్నావ్.. మరి 2014లో ఎలా గెలిచావ్ అని ప్రశ్నించారు. గెలిస్తే నీ క్రెడిట్.. లేదంటే ఎదుటి వాళ్ల తప్పా అని ప్రశ్నించారు. సోషియల్ మీడియాలో నీ మనుషులు చేస్తున్న పోస్టులు ఒకసారి చూడాలన్నారు. తెలంగాణలో డబ్బులు ఉన్న వారికి రేవంత్‌రెడ్డి టికెట్ ఇచ్చారని, ఇక్కడ కూడా అంతే అంటూ పోస్టులు పెడుతున్నారని, గతంలో కూడా వందకోట్లు పెట్టి పార్టీని కొంటానన్నారు. తెలుగుదేశాన్ని తగ్గించి ఇలాంటి మాటలు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. వంద కోట్లు తీసుకుని వస్తే నిన్ను పదిసార్లు కొంటానన్నారు. పార్టీకి రావాలనుకుంటే ధర్మవరం ప్రజలకు, కార్యకర్తలకు, చంద్రబాబు, లోకేష్‌కు క్షమాపణ చ ఎప్పి రావాలని సూచించారు. పార్టీలోకి వచ్చి కష్టపడితే ఏదో ఒక పదవి ఇస్తామన్నారు. మరోవైపు ధర్మవరం చెరువుకు నీరు తెప్పించేందుకు 3 కోట లరూపాయలు బిల్లులు చేసుకున్నారని ఆరోపించావు.. అసలు ఏ కాల్వ ఎప్పుడు చేశావ్.. ఎవరు బిల్లులు చేసుకున్నారో స్పష్టంగా చెప్పాలన్నారు. నీ అసమర్థత, షోలు చేయడం వలన ఆ రోజు ఇంకా చాలా చెరువులకు నీరు అందలేదన్నారు. మరోవైపు రోడ్డు పనుల మిగతా 2 లో...

పరిటాలది కుమ్మక్కు రాజకీయం

- పార్టీ ప్రతిష్టను దెబ్బతీసింది మీరు కాదా..
- గోనుగుంట్ల వర్గీయులు

మాట్లాడుతున్న గోనుగుంట్ల వర్గీయులు

ధర్మవరం, డిసెంబర్ 31 ప్రభాతవార్త

ప్రరిటాల కుటుంబానిది కుమ్మక్కు రాజకీయమని గోనుగుంట్ల సూర్యనారాయణ వర్గీయులు తుంపర్తి పరమేష్, అరవిందరెడ్డి, డిష్‌రాజులు తెలిపారు. ధర్మవరం చెరువు నింపేందుకు కృష్ణ జలాల సాధనలో భాగంగా కాలవపై పహారా కాయడం పరిటాల శ్రీరామ్‌కు పబ్లిసిటీగా కనిపించడం దురదృష్టకరమన్నారు. కాలవ మీద వందల మంది కార్యకర్తలతో పహారాకాయడం ఆయనకు తెలియనిది కాదన్నారు. పనిమంతుడైన గోనుగుంట్ల సూర్యనారాయణను విమర్శించడం మానుకోవాలని వారు సూచించారు. ధర్మవరం అభివృద్ధిలో అడుగడుగునా అడ్డుపడినది మీరు కాదా అంటూ విమర్శించారు. పట్టణంలో పేదలకు ఇంటి పట్టాలు ఇచ్చేందుకు చేసిన భూ సేకరణకు నిధులు రాకుండా చేసింది పరిటాల సునిత కాదా అంటూ వారు ప్రశించారు. ధర్మవరం చెరువును నింపడానికి, కృష్ణ జలాలకు అడ్డుపడలేదా అంటూ ప్రశ్నించారు. ఇందులో పరిటాల కుటుంబ పాత్ర లేదని చెప్పగలరా అంటూ నిలదీశారు. అవకాశ వాది రాజకీయాలు చేసేందుకే పరిటాల కుటుంబం ధర్మవరం వచ్చిందని వారు తెలిపారు. నాడు అభివృద్ధికి అడ్డుపడి నేడు ధర్మవరంను అభివృద్ధి చేస్తామని చెప్పడాన్ని ఎలా నమ్మాలని వారు అన్నారు. 2009లో గోనుగుంట్ల సూర్యనారాయణకు పార్టీ సింబల్ లేకుండా చేసిన ఘనత మీది కాదా అంటూ విమర్శించారు. 2014, 19 ఎన్నికల్లో టిడిపి పరాజయానికి పాటుపడ్డది మీరు కాదా అంటూ నిలదీశారు. టిడిపిలోని పరిటాల వర్గీయులను వైసీపీలో చేర్పించి తిరిగి ఇప్పుడు టిడిపిలోకి చేర్చుకోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. సంక్లిష్ట పరిస్థితుల్లో పార్టీ మారినప్పటికీ గోనుగుంట్ల ధర్మవరం ప్రత్యర్థిని వదలలేదన్నారు. ప్రజలకు అండగా నిలబడి తనవంతు సాయం చేస్తూనే ఉన్నారని వారు తె లిపారు. కుమ్మక్కు రాజకీయాలకు గోనుగుంట్ల దూరమన్నారు. సొంత నిధులతో కాలువలు తవ్వించి ధర్మవరం చెరువును నింపినది నిజం కాదా అన్నారు. ధర్మవరం చెరువకు నీరు రాకుండా అడ్డుకున్నది పరిటాల కుటుంబ కాదా అన్నారు. స్థానిక వైసీపీ ప్రజా ప్రతినిధి చంద్రబాబునాయుడు కుటుంబాన్ని విమర్శించినప్పుడు మీరు ఎందుకు కల్పించుకోలేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే దురాగతాలను ఏనాడైనా తప్పు బట్టారా అని ప్రశ్నించారు. టిడిపికి కంచుకోటగా ఉన్న ధర్మవరంలో స్థానిక ఎన్నికల్లో ఎంత మందిని గెలిపించుకున్నారని వారు ప్రశ్నించారు. ధర్మవరంను ఆదాయ వనరుగా వినియోగించుకునేందుకు ధర్మవరం వచ్చారని వారు అన్నారు. ఇప్పటికైనా నిబద్ధత కలిగిన గోనుగుంట్లను విమర్శించడం మానాలని వారు హితవు పలికారు. సమావేశంలో పలువురు పాల్గొన్నారు.

02ATP27_02ATP27.qxd 31-12-2023 PM 11:15 Page 1

కేశఖండన కార్యక్రమానికి హాజరైన మాదినేని ఉమా మహేశ్వర్‌నాయుడు

కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త

చిన్నారితో ఉమా మహేశ్వరనాయుడు

మున్సిపాలిటీ పరిధిలోని ముదిగల్లు గ్రామానికి చెందిన తెలుగు యువత నాయకుడు రాజశేఖర్ కుమారుడు సాయితేజ శఖండన కార్యక్రమం ఆహ్వానం మేరకు కళ్యాణదుర్గం టిడిపి ఇన్‌చార్జ్ మాదినేని ఉమామహేశ్వరనాయుడు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం రామగిరి మండలం నసనకోట ముత్యాలమ్మ పల్లి గ్రామంలో నిర్వహించారు.

వివాహ వేడుకలకు హాజరైన బండి కిష్టప్ప....

రాయదుర్గం, డిసెంబర్ 31 ప్రభాతవార్త:

వధువరులను ఆశీర్వదిస్తున్న బండి కిష్టప్ప....

పట్టణంలో ఆదివారం సీతారామాంజినేయ కళ్యాణ మండపంలో పరశురెడ్డి వారి ఆహ్వానం మేరకు నూతన వధువరులు సవిత, ఈశ్వరెడ్డిల వివాహ వేడుకలకు రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షుడు నాయకుల బండి కిష్టప్ప హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. అనంతరం గుమ్మఘట్ట మండలంలోనని దేవరెడ్డిపల్లిలో జరిగిన గొల్ల దాసప్ప వారి ఆహ్వానం మేరకు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధువరులు సంధ్య, రాధాక్రిష్ణలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, మీడియా సలహాదారుడు తలారి మలయ్య, మిత్రుడు విశాంత్రి ఉద్యోగి గొల్ల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

నీటి పరఫరా చేయాలని ఖాళీబిందెలతో రోడ్డెక్కిన మహిళలు....

10రోజులైనా మాకు నీరులేక అల్లాడుతున్నామంటున్న కాలనీ ప్రజలు...

రాయదుర్గం, డిసెంబర్ 31 ప్రభాతవార్త:

రోడ్డుపై ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న మహిళలు....

పట్టణంలోని కోతిగుట్ట ప్రాంతం లో గత 10రోజు లుగా తమకు తాగు నీటిని విడుదల చేయలేదని ఆ కాలనీ ప్రజలు ఆదివారం సాయం కాలం అనంతపురం ప్రధాన రహదారిపై ఖాళీ బిందెలతో రోడ్డుపై బైటాయించి నిరసన వ్యక్తం చేశారు. మాకు నీరు కావాలని మహిళలు నినాదాలు చేస్తూ దాదాపు గంటకు పైగా తమ నిరనను వ్యక్త పరిచారు. తమ ప్రాంతంలో గత 10 రోజుల నుండి నీటిని విడుదల చేయడం లేదని, మేము నీరులేక అనేక ఇబ్బందులకు గురవుతున్నామ న్నారు. మున్సిపాలిటికి నీటి గుత్తులు కట్టకపోతే మా ఇళ్ల వద్దకు పైపులను తొలగిస్తామని అధికారులు వస్తుంటారని, కానీ మాకు నీటిని విడుదల చేయాలన్న ఆలోచన కూడా వారికి లేదన్నారు. 10రోజులకోసారి నీటిని వదిలినా మా ప్రాంతంలో 10నిమిషాలకంటే ఎక్కువసేపు వదలరని ఇలా చేస్తే మేము ఎలా బ్రతకాలన్నారు. నీటి కోసం అనేక ఇబ్బందులు పడుతున్నామని, ఇంత జరిగినా సంబందిత అధికారులు ఏమాత్రం కన్నెత్తైనా చూడటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే నీటిని కూడా అధికారులు సక్రమంగా మాకు వదలడం లేదని ఇలా చేస్తే మేము నీటి కోసం ఎక్కడికి వెళ్లాలన్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు వెంటనే నీటిని వదలకుంటే మును ముందు మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించి తమ నిరసనను తెలుపుతామని కాలనీ ప్రజలు హెచ్చరించారు.

అయ్యప్పస్వామి ఆలయంలో పెరిగిన హుండి ఆదాయం....

కణేకల్లు, డిసెంబర్ 31 ప్రభాతవార్త:

హుండిని లెక్కిస్తున్న స్వాములు..

మండల కేంద్రంలోని చెరువుకట్ట రోడ్డులో వెలసిన శ్రీ అయ్యప్పస్వామి దేవాలయంలో ఆలయ అధ్యక్షులు నాగభూషణం, గురుస్వాములు నాగప్ప ఆధ్వర్యంలో ఆదివారం హుండి లెక్కింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు నాగభూషణం మాట్లాడుతూ రెండు సంవత్సరాల నుండి లెక్కింపు చేసినందున ఈ సంవత్సరం హుండి లెక్కింపు నిర్వహించామన్నారు. రూ.96,860 హుండి ద్వారా ఆదాయం వచ్చినట్లు ఆయన తెలిపారు. ఆలయం సంవత్సరం ఖర్చు దాదాపు రూ.1.20లక్షల పైమాటే ఉంటుందని, ఈ గుడికి ఆదాయం లేనందున ఈ డబ్బులు ఎంతో దోహదపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి రాపాప్రకాష్, సోమశేఖర్‌రెడ్డి, కోశాధికారి సుధాకర్, ప్రసాద్, మల్లికార్జున, కోరి శేఖర్, జియో ఉమేష్, ఆలయ అర్చకులు వినయ్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించే వరకు ఈ ఉద్యమాన్ని ఆపే ప్రక్తేలేదు...

సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లికార్జున

రాయదుర్గం, డిసెంబర్ 31 ప్రభాతవార్త:

సమ్మెలో భాగంగా అర్ధనగ్న ప్రదర్శన చేస్తున్న మున్సిపల్ కార్మికులు..

రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఔట్సోర్సింగ్ కార్మికులు చేస్తున్న సమ్మెపట్ల రాష్ట్ర ప్రభుత్వం చూసి చూడనట్లుగా పట్టి పట్టనట్లుగా వ్యవహరించడాన్ని సిఐటియు తీవ్రంగా ఖండిస్తోందని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లికార్జున పేర్కొన్నారు. మున్సిపల్ కార్మికులు చేపట్టిన రాష్ట్ర నిరవధిక సమ్మె ఆదివారం ఆరవరోజులో భాగంగా స్థానిక వినాయక సర్కిల్ నుండి శిబిరం వరకు అర్ధనగ్నంగా ప్రదర్శన చేపట్టి రాష్ట్ర ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ మున్సిపల్ ఔట్సోర్సింగ్ పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులు చేస్తున్న సమ్మెపట్ల అసత్య ప్రచారాలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలను చేయడాన్ని మానుకొని తక్షణమే మున్సిపల్ కార్మిక సమస్యలు పరిష్కరించేందుకు చొరవ చూపాలని లేనిపక్షంలో ఈ సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్‌వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు రాము, తిప్పేస్వామి, మల్లేష్, తిప్పేరుద్ర, మైలారప్ప, నరసింహులు, పారిశుద్ధ్య ఇంజనీరింగ్ కార్మికులు పాల్గొన్నారు.

నిరుద్యోగులను వంచించిన ప్రభుత్వం

హిందూపురం టౌన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న రవితేజరెడ్డి

ప్రతి ఏడాది జనవరి మాసంలో నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని హామి ఇచ్చి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిరుద్యోగులను వంచించాడని భారతీయ జనతాపార్టీ యువమోర్చా జిల్లా అధ్యక్షులు రవితేజరెడ్డి అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికల ముందు జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో 2,30,000 ఉద్యోగాలు భర్తీ చేస్తామని నమ్మించి నిరుద్యోగుల గొంతు కోశారని ఇప్పటి వరకు పది వేల ఉద్యోగాలు ఇచ్చి వాటిని కూడా పూర్తిగా భర్తీ చేయలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎన్‌సిఆర్‌బి గణాంకాల ప్రకారం మన రాష్ట్రంలో ఇప్పటి వరకు 1345 మంది నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకున్నారని దీనికి పూర్తి బాధ్యత జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానిదేనన్నారు. సిఎం జగన్ గత నాలుగు సంవత్సరాల పాలనలో యువతకు ఉద్యోగాలు కల్పించకుండా ఇప్పుడు ఆడుదాం ఆంధ్ర అని క్రీడలు ఆడుకోవడం ఏంటని ప్రశ్నించారు. అంతేకాకుండా వెయ్యి కోట్ల ప్రజాధనం పార్టీ ప్రచారానికి వాడినట్లు ఆరోపించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి నిరుద్యోగులపై చిత్తశుద్ధి వుంటే ఈ జనవరి మాసంలోనైనా జాబ్‌క్యాలెండర్ విడుదల చేసి యువతను ఆదుకోవాలన్నారు. లేనిపక్షంలో బిజెపి పెద్దఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం హిందూపురం పట్టణ యువమోర్చా అధ్యక్షులుగా ఎన్నికైన జయకృష్ణను జిల్లా కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బాలగోపాల్, జిల్లా ఉపాధ్యక్షులు శిరీష, జిల్లా ఉపాధ్యక్షులు మారుతి, జిల్లా కార్యదర్శి సునీల్, హరీష్, బిజెవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

హిందూపురం టౌన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త

మెడికల్ క్యాంపు ప్రారంభిస్తున్న దృశ్యం

వనిచర్ణ్ మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షుడు చలపతి కిమ్స్ సవేరా మరియు పుష్ప గురి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం హిందూపురం పట్టణంలోని పరిగి రోడ్డులో గల ఓ కళ్యాణమండపంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో హిందూపురం ప్రాంతం నలుమూలల నుండి దాదాపు 400 మంది వైద్య శిబిరంలో పాల్గొని చికిత్సలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో లాయర్ చంద్ర, శ్రీనివాసులు, ఇమ్రాన్, డాక్టర్ షాహిద్, తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

హిందూపురం టౌన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త

అర్ధనగ్న ప్రదర్శన చేస్తున్న టిడిపి నాయకులు

మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలుగుదేశం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. మున్సిపల్‌పారిశుద్ధ్య కార్మికులు చేపడుతున్న నిరవధిక రిలే నిరాహారదీక్షకు తెలుగుదేశం పార్టీ మద్దతు తెలిపింది. ఈ మేరకు ఆదివారం టిడిపి నాయకులు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పట్టణంలోని ప్రధాన రహదారిపై అర్ధనగ్న ప్రదర్శన చేశారు. కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వం మొండిగా వ్యవహరించడం సరికాదని వెంటనే స్పందించి న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు డిఇ రమేష్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉత్తమ సమైక్యగా గుర్తింపు

హిందూపురం టౌన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త

సత్యసాయి జిల్లా చిన్నపిల్లల వైద్యుల సమైక్యకు ఉత్తమ సమైక్యగా గుర్తిస్తూ అవార్డు ప్రకటించడం జరిగింది. ఈ మేరకు అఖిల భారత చిన్నపిల్లల వైద్యుల సమైక్య ముంబై కేంద్ర కార్యాలయం నుండి సత్యసాయి జిల్లా చిన్నపిల్లల వైద్యుల సమైక్య అధ్యక్షుడు డాక్టర్ కేశవులకు ఒక సందేశాన్ని పంపించారు. జనవరిలో కొచ్చిన్‌లో జరిగే జాతీయ చిన్నపిల్లల వైద్యుల సమైక్య సదస్సులో సత్యసాయి జిల్లా సమైక్య ఈ అవార్డు అందుకోనుంది. ఈ సందర్భంగా కేశవులు మాట్లాడుతూ గుర్తింపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

అర్చక సమాఖ్య 2024నూతన క్యాలెండర్ ఆవిష్కరణ...

రాయదుర్గం రూరల్, డిసెంబర్ 31 ప్రభాతవార్త:

నూతన క్యాలెండరును ఆవిష్కరిస్తున్న దృశ్యం...

పట్టణంలోని కోట ప్రాంతంలో ఉన్న శ్రీ ప్రసన్న వెంకటరమణ స్వామి దేవాలయంలో ఆదివారం ఉదయం ఉమ్మడి అనంతపురం జిల్లా అర్చక సమాఖ్య యొక్క 2024నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విప్రమలై విశిష్టాద్వైత విశ్వమాత ఆశ్రమ పీఠాధిపతులు మరియు శ్రీ విప్రమలై లక్ష్మి నవనరసింహస్వామి దేవాలయ ప్రధాన స్థాపకులు అడియేన్ శ్రీ స్వామిదాసన్, ఎ.పి. రామమూర్తి స్వామి వారు హాజరైయ్యారు. అనంతరం వారి చేతుల మీదుగా ఈ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరింపచేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం, సత్యసాయి జిల్లా అర్చక సమాఖ్య ప్రధాన కార్యదర్శి దేవరెడ్డిపల్లి రాజేష్, రెండు జిల్లాల అర్చక సమాఖ్య కార్యవర్గ సభ్యులు,అర్చకులు తదితరులు హాజరైయారు.

సి అండ్ ఐజిఎం క్యాలెండర్ విడుదల

కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త

ఆదివారం సి అండ్ ఐ జి మిషన్‌చర్చి క్యాలెండర్‌ను సంఘ సెరకెటరీ అర్థర్‌బాబు అధ్యక్షులుగా ఈ కార్యక్రమంనిర్వహించారు. ఈ చర్చి నూతన సంవత్సర క్యాలెండర్‌ను చర్చి సభ్యులు వాల్మీకి జ్యోతి జోసెఫ్, సంతోషమ్మ కుటుంబం వారు స్పాన్సర్ చేశారు. వీరి కుటుంబం చేత ఈ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరణ చేశారు. ఈకార్యక్రమం సంఘ కాపరి, సీనియర్ కాపరి సువార్తికులు డికన్ బోర్డు పెద్దలు అధ్యక్షులు సభ్యులు అందరు కలిసి ఈ కార్యక్రమంలో ప్రార్థనతో ఈ కార్యక్రమం సంఘ అందరి సమక్షంలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సంఘ కాపరి డిఎన్‌పాల్, సీనియర్ కాపరి రెవరెండ్ ఐజయ్య, ప్రార్థనతో ఆవిష్కరణ చేశారు. సువార్తకులు చల్లా క ఇషోర్, కమిటీ వారు పెద్దలు అధ్యక్షులురాజశేఖర్, సెక్రెటరీ, జోసెఫ్ కిషోర్, టీచర్ భాస్కర్, సునీల్‌కుమార్ జ్ఞానసుందర్, చంద్రశేఖర్, తిమోతి, ఆహారోను, రవికుమార్, టీచర్ సతీష్, రఘు, సతీస్ శరణ్, విశ్వాసులు, మహిళలు వృద్దులు యవనస్తులు తదితరులు పాల్గొన్నారు.

అనంత ఎంపి స్థానం కురబలకు కేటాయించాలి

డి.హిరేహాళ్ డిసెంబరు 31 ప్రభాతవార్త

మాట్లాడుతున్న కురుబ సంఘం సభ్యులు

అనంతపురం జిల్లాలో అత్యధిక సంఖ్యలో ఉన్న ఒకటైన కురబ సామాజిక వర్గంకు అనంతపురం పార్లమెంటు స్థానం కేటాయించాలని కురుబ సంఘం సభ్యులు విన్నవించారు. ఆదివారం డి.హిరేహాళ్ మండలం లింగమనహళ్ళి గ్రామంలో కురుబ సంఘం నాయకులు, తెదేపా మద్దతుదారులు కె.కేశవమూర్తి, కె.తిప్పేస్వామి ఇతర సభ్యులు తెదేపా అధిష్టానంను కోరారు. గెలుపోటమిలను నిర్ధారించే కురుబ సామాజక వర్గంకు పార్లమెంట స్థానం, రెండు అసెంబ్లీ స్థానాలను కేటాయించాలని ఆయా రాజకీ పార్టీలను ఈ సందర్భంగ డిమాండ్ చేశారు. అనంతపురం ఉమ్మడి జిల్లాలో కురబ సామాజిక వర్గం రాజకీయంగా, ఆర్థికంగా బలంగా ఉన్నారని తెదేపా అనంత ఎం.పి.స్థానం అనంతపురం కురుబ సంఘం నాయకుడు రాజహంస శ్రీనివాసులు కు కేటాయించాలని వారు తెలిపారు. జిల్లాలో రెండు అసెంబ్లీ, ఒక ఎంపి స్థానం కేటాయించిన రాజకీయ పార్టీలకు కురబ సామాజిక వర్గం అండగ నిలుస్తుందని వారు ఈ సందర్భంగ చెప్పారు. ఈ సమావేశంలో కురబ సంఘం సభ్యులు బసప్ప, వన్నూరప్ప, నాగన్న, హనుమండు, రాము పాల్గొన్నారు.

వ్యవసాయాభివృద్ధిపై నియోజకవర్గ సదస్సులో పాల్గొనేందుకు ఆహ్వానం

-జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేష్

ఉరవకొండ, డిసెంబర్ 31 ప్రభాతవార్త

జై కిసాన్ ఫౌండేషన్ అధ్యక్షులు నాగమల్లి ఓబులేష్

వ్యవసాయాభివృద్ధి అనే అంశంపై ఉరవకొండలో నియోజకవర్గస్థాయిలో త్వరలో నిర్వహించే సదస్సులో పాల్గొని సలహాలు, సూచనలు అందించాలనుకునే ఉత్సాహవంతులు, చైతన్యవంతులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేష్ కోరారు. ఆదివారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ సదస్సులో పాల్గొనదలచిన వారు సలహాలు, సూచనలను రాతమూలకంగా తీసుకొనివచ్చి వివరించడం లేదా, పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించాల్సి ఉంటుందన్నారు. సదస్సులో రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, రాజకీయ నాయకులు, స్వచ్ఛంధ సేవా సంస్థల నిర్వాహకులు ఎవరైనా పాల్గొనవచ్చన్నారు. పాల్గొనదలచిన వారు 80747 80746కు ఫోన్‌చేసి పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సదస్సు ఎక్కడ, ఎప్పుడు జరిగేది త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు.

జంగమ సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

ఉరవకొండ, డిసెంబర్ 31 ప్రభాతవార్త

నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జంగమ సంక్షేమ సంఘం నాయకులు

జంగమ సంక్షేమ సంఘం 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను సంఘం బాధ్యులు ఆవిష్కరించారు. పట్టణంలోని స్థానిక పురాతన మల్లేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం సంఘం సమావేశం అధ్యక్షులు గుడి బండయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం బాధ్యులు నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించి నూతన సంవత్సరంలో అందరికీ మంచి జరుగాలని కోరుకొంటూ మల్లేశ్వరస్వామికు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి కొళ్లి బసవరాజు, ఉపాధ్యక్షులు యం.రాచప్పస్వామి, నాయకులు మఠం ఋషేంద్ర, మఠం విజయకుమార్, మఠం శ్రీకంఠం, మఠం లేపాక్షి, మఠం నటరాజు, అర్చకులు విరుపాక్షిస్వామి, ధనుంజయ, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు రామన్నకు సన్మానం

-ఎస్సీ, ఎస్టీల సమస్యలపై స్పందించాలని కోరిన అంబేద్కర్ యువజన సంఘం

ఉరవకొండ, డిసెంబర్ 31 ప్రభాతవార్త

సన్మానించిన దృశ్యం

జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా నూతనంగా నియమితులైన రామన్నను ఉరవకొండ పట్టణంలోని 3వ వార్డు అంబేద్కర్ యువజన సంఘం ఆదివారం ఘనంగా సన్మానించింది. జిల్లా కేంద్రం అనంతపురంలోని జిల్లాపరిషత్‌కార్యాలయంవద్ద ఆయనతోపాటు ప్రజాగాయకుడు ఆదినారాయణను పూలమాలతో సనా మ్మానించారు. జిల్లాలో ఎస్సీ,ఎస్టీల సమస్యలపై స్పందించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు తంబన్న, క్రిష్ణ, మోహన్, తేజ, చాముండి, హరికిషోర్, అజిత్, భవాని పాల్గొన్నారు.

జగన్‌పాలనలో ఉద్యోగులకు అష్టకష్టాలు

తాడిమర్రి, డిసెంబర్ 31 ప్రభాతవార్త

డ్వాక్రా మహిళలకు సంఘీభావం తెలిపిన దృశ్యం

ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఉద్యోగులను అష్టకష్టాలు పెడుతోందని ఉమ్మడి అనంతపురం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు గోనుగుంట్ల భూషన్ అన్నారు. తాడిమర్రిలో రెవెన్యూ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ కార్మికులు సమ్మె చేస్తుండటంతో ఆయన వారిని పరామర్శించి సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ కార్మికులు అంగన్‌వాడీ కార్మికులు ఇలా అనేక మంది ఉద్యోగస్తులు తమ న్యాయమైన డిమాండ్ల కోసం సమ్మె చేస్తుండగా ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యం అవలంభిస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం సర్పంచులకు కేటాయించిన 8వేల కోట్ల రూపాయల నిధులను కూడా రాష్ట్రప్రభుత్వం వాడుకుందని ఆ మొత్తాన్ని చెల్లించాలని సర్పంచులు ధర్నా చేసిన జగన్ పట్టించుకోవడం లేదన్నారు. ఇలాంటి నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలని రాబోయే ఎన్నికల్లో అంగన్‌వాడీ కార్మికులు తెలుగుదేశం పార్టీకిమద్దతు పలకాలని కోరారు.

వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించిన వైకాపా మండల అధ్యక్షులు

గుడిబండ, డిసెంబర్ 31 ప్రభాతవార్త

వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డిఎల్ యంజారేగౌడ్

మండల కేంద్రంలో వైకాపా మండల అధ్యక్షులు డిఎల్ యంజారేగౌడ్ వార్త పత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సభ్య సమాజంలో జరిగే సంఘటనలను ప్రజలకు చేరువ చేయడంలో వార్త దినపత్రిక ప్రముఖ పాత్ర వహిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు చంద్రశేఖర్, జెసిఎస్ కన్వీనర్ శివకుమార్, సర్పంచులు రంగస్వామి, లక్ష్మినారాయణ, వైకాపా నాయకులు రామచంద్ర, పాండు, జమ్మలబండ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన డిఎస్పీ

గుడిబండ, డిసెంబర్ 31 ప్రభాతవార్త

రికార్డులను పరిశీలిస్తున్న డిఎస్పీ

గుడిబండ పోలీస్‌స్టేషన్‌ను పెనుకొండ డిఎస్పీ హుస్సేన్ పీరా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్టేషన్లఓని పలు రికార్డులను పరిశీలించారు. అలాగే ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో శాంతిభద్రతలు పరిరక్షణకు పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, మండలంలో ఎలాంటి అవాంఛనీయ, అసాంఘీక కార్యకలాపాలకు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా చూడాలని పోలీసులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మడకశిర సిఐ సురేష్‌బాబు, సబ్‌ఇన్స్పెక్టర్ మునిప్రతాప్, ఏఎస్ఐ చంద్రశేఖర్, హెడ్ కానిస్టేబుల్ రామాంజినేయులు, కానిస్టేబుల్‌లు రఫిక్, చంద్రనాయక్, రామప్ప తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

శంకర్‌నారాయణ ముద్దు మంత్రి ఉషాశ్రీ చరణ్ వద్దు..

- తీవ్ర వ్యతిరేక వ్యక్తం చేసిన మండల వైసీపీ శ్రేణులు

రొద్దం, డిసెంబర్ 31 ప్రభాతవార్త

ర్యాలీగా వెళ్తున్న వైసీపీ శ్రేణులు

రాబోవు ఎన్నికల్లో తిరిగి శంకర్‌నారాయణకు చోటు కల్పించి నియోజకవర్గ ప్రజలకు న్యాయం చేయమని వైసీపీ ప్రభుత్వానికి శంకర్ నారాయణ ముద్దు మంత్రి ఉషాశ్రీ చరణ్ వద్దు అంటూ ప్రతం ర్యాలీ చేపట్టి మండల వైసీపీ శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు. ఆదివారం మండలంలోని మండల నాయకులు ఎంపిటిసిలు, సర్పంచులు, ఫీల్డ్ అసిస్టెంట్లు స్టోర్ డీలర్లు, సచివాలయ కన్వీనర్లు కార్యకర్తలు అభిమానులు అందరూ కలిసి వైఎస్ఆర్‌సిపి నుంచి ఫ్లకార్డులు పట్టుకొని నినాదాలు చేస్తూ పుర వీధుల గుండా తిరిగి ర్యాలీ చేపట్టారు. వైసీపీ శ్రేణులు మాట్లాడుతూ.. గత 25 ఏళ్లుగా పెనుకొండను తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకుందని 2019 ఎన్నికల్లో కార్యకర్తలు నాయకులు అందరూ కలిసి శంకర్‌నారాయణను ఎమ్మెల్యేగా గెలిపించుకునే జగన్‌మోహన్‌రెడ్డికి బహుమతిగా అందించామన్నారు. పెనుకొండ నియోజకవర్గం అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి గత 25 ఏళ్ల కాలంలో జరిగినటువంటి అభివృద్ధి పెనుకొండ నియోజకవర్గంలో చేసి చూపించాడని ఈ రోజున కొత్త వ్యక్తులను ఇక్కడకు తీసుకురావడంతో తిరిగి తెలుగుదేశంపార్టీ వారికి అవకాశం ఇచ్చినట్లు ఉంటుందని అధిష్టానం గ్రహించే నియోజకవర్గ వైసీపీ కార్యకర్తలకు న్యాయం జరిగేలా శంకర్‌నారాయణకు మరోసారి అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని వేడుకొన్నారు. ఈ కార్యక్రమంలో బోయ తిమ్మయ్య ఎంపిపిచంద్రశేఖర్,బి.నారాయణరెడ్డి,కలిపిశ్రీనివాసులు, నగరూరు నారాయణరెడ్డి, మారుతిరెడ్డి, రవిశంకర్‌రెడ్డి, రాజారెడ్డి, శ్రీనివాసులు, సర్పంచులు పరమేష్, రాము సోమిరెడ్డి, రూప, విశ్వ శివరాజ్ అంజన్‌రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎన్నికల ముందే జెండాను పీకేసిన జగన్

మొదటిపేజి తరువాయి... ఎన్నికల్లో లబ్ది పొందారన్నారు. ఎన్నికల ముందు సొంత బాబాయ్ వివేకా నంద రెడ్డిని హత్య చేసి మొదట గుండెపోటు అని, నారా సుర రక్త చరిత్ర అని ఆ హత్యను చంద్రబాబునాయుడుపై నెట్టేసి సిబిఐ విచారణ చేయించాలని జగన్ డిమాండ్ చేశారని అధికారంలోకి వచ్చిన తర్వాత సిబిఐ విచారణ వద్దంటూ పిటీషన్‌ను ఉపసంహరించుకున్న విషయాన్ని గుర్తు చేశారు. హత్య చేసిన నింధితులను కాపాడుకుంటూ వస్తూ కొమ్ముకాస్తున్నారని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిజస్వ రూపాన్ని ప్రజలు ఆలోచించుకోవాలన్నారు. పోలవరాన్ని అర్థాంతరంగా నిలిపివేసిన ఘనత జగన్‌కే దక్కుతుందని గతంలో లేనిపోని విమర్శలు చేసిన వైకాపా ఎందుకు పోలవరాన్ని పూర్తి చేయలేదో ప్రజలకు తెలపాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ పేరుమీద ఉద్యోగులను మోస

చంద్రబాబు సూపర్ సిక్స్‌తో టిడిపి విన్ - టిడిపి నాయకులు

ఓబుళదేవరచెరువు, డిసెంబర్ 31, ప్రభాతవార్త : టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకంతో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధిస్తుందని టిడిపి నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం మండలంలోని తంగేడుకుంట పంచాయితీ పరిధిలోని గ్రామాలలో పుట్టపర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పల్లె రఘునాథరెడ్డి ఆదేశాల మేరకు కన్వీనర్ జయచంద్ర ఆధ్వర్యంలో బూబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు గ్రామం లోని ప్రతి ఇంటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకం ద్వారా అక్కచెల్లెమ్మలకు నెలకు రూ 1500, ఇంట్లో ఎంత మంది చదువుతున్నా అందరికీ ఏడాదికి రూ 15 వేలు, ప్రతి రైతుకు సంవత్సరానికి రూ 20 వేలు, యువగళం నిధి ద్వారా యువతకు ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి రూ 3 వేలు, ఇంటింటికి తాగునీటి కులాయి కనెక్షన్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సంవత్సరానికి ఉచి తంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇవ్వనున్నారన్నారు. అంతే కాకుండా ప్యూ ర్‌టు రిచ్ పథకం, బిసిలకు రక్షణగా ప్రత్యేక రక్షణ చట్టం అమలు చేస్తారన్నారు. టిడిపి అధికారం లో ఉన్నప్పుడు రాష్ట్రంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరిగాయన్నారు. వైకాపా అధికారం లోకి వచ్చాక మూడు రాజధానులు అంటూ అభివృద్ధిని ఎక్కడిక్కడే ఆపివేశారన్నారు. పరిశ్రమలు రాక నిరుద్యోగం పెరిగిపోయి యువత ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్లిన విషయాన్ని గుర్తుచేశారు. 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రానికి తిరిగి జవస త్వాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకు లు సాకివేల శ్రీనివాసులు, డ్రిప్పు నాగరాజు, చౌట కిష్టప్ప, భానుచందర్, శెట్టి వారి చంద్ర, లక్ష్మినారాయణ, రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో టిడిపి నాయకులు

తెలంగాణ కంటే అదనంగా ఇస్తానన్న హామీని విస్మరించిన జగన్
- సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్

ఓబుళదేవరచెరువు, డిసెంబర్ 31, ప్రభాతవార్త : సిఎం జగన్‌మో హన్‌రెడ్డి ఎన్నికల సందర్భంగా అంగన్‌వాడీ అక్కచెల్లెమ్మలకు తెలం గాణ కంటే అదనంగా వెయ్యిరూపాయలు ఇస్తానన్న హామీని సిపిఎం జిల్లా కార్య దర్శి ఇంతియాజ్ అన్నారు. స్థానిక సిడిపిఓ కార్యాలయం వద్ద అంగ న్వాడీలు చేపడుతున్న సమ్మె ఆదివారం 20వ రోజూ కొనసాగింది. ఈ సమ్మెలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జగన్‌మోహన్‌రెడ్డి మాట తప్పం మడమ తిప్పం అంటూ ఎక్కడ చూసినా ఊదరగొడుతూ ప్రజలను మభ్యపెడుతున్నారే గాని క్షేత్ర స్థాయిలో అవి చెల్లుబాటు కావడం లేదన్నారు. ఎన్నికల సందర్భంగా ఓట్ల కోసం అంగన్‌వాడీలపై కపట ప్రేమను ప్రదర్శిస్తూ తెలంగాణా కంటే అధన ంగా వెయ్యి రూపాయలు వేతనం ఇస్తానన్న మాట విస్మరిచలేదానని ప్రశ్నిం చారు. నాలుగున్నర సంవత్సరాలుగా అంగన్‌వాడీలతో వెట్టి చాకిరీ చేయిస్తూ వారి న్యాయమైన సమ స్యలను పరిష్కరించక పోవడం దుర్మార్గం అన్నారు. ప్రభుత్వం ఇలాగే మొండి వైఖరి ప్రదర్శిస్తే అంగన్‌వాడీల సత్తా ఎంటో రాబోయే ఎన్నికల్లో చూపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు శ్రీరాములు, కుళ్లాయప్ప, అంగన్ వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు, కిష్టమ్మ, కమలమ్మ, వరలక్ష్మి, అరుణమ్మ, అనసూయ, సుకనయ్య, జయమ్మ, కళావతి, స్వర్ణకుమారి, మణిమాల, శ్యామల, సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి

కోవిడ్ వేరియంట్ జేఎన్-I పట్ల ఆందోళన వద్దు.... జాగ్రత్త చాలు
- విమ్స్ ఆస్పత్రిలో కోవిడ్ నియంత్రణపై పరిశీలన సభలో జిల్లా మంత్రి బి.నాగేంద్ర

బళ్లారి, డిసెంబర్31, ప్రభాతవార్త; జిల్లాలో ఎటువంటి నూతన వేరియంట్ కోవిడ్ కేసులు నమోదు కాలేదని, కోవిడ్‌ను నియంత్రించడంలో జిల్లా యంత్రా ంగం సన్నద్ధంగా ఉన్నదని, సార్వజనికులు ఎటువంటి ఆందోళన చెందవద్దని, జాగ్రత్తలు పాటిస్తే చాలునని జిల్లా ఇన్‌చార్జి మంత్రి బి.నాగేంద్ర తెలిపారు. నగరంలోని విమ్స్ ఆస్పత్రి పాలనాభవనం సభాభ వనంలో శనివారంనాడు కోవిడ్ నియంత్రణ అంశంపై జరిపిన పరిశీలన సభ కు అధ్యక్షత వహించి అధికారుల నుంచి సమాచారం పొంది మాట్లా డారు. కోవిడ్ ఎదుర్కొనేందుకు జిల్లాలో అవసరమైన అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసిన ందుకు శ్లాఘిస్తున్నట్లు తెలిపారు. ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరుపు తూ వైద్యాధికారుల్ని, వైద్యసిబ్బందిని చికిత్స కోసం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. డీహెచ్ఓ డా.వై.రమేష్‌బాబు మాట్లాడుతూ ఇప్పటికే జిల్లాలోని అన్ని ఆస్పత్రులతో పాటు 275 వెంటిలేటర్లు, 889 ఆక్సిజన్‌తో కూడిన పడకలు, 356 ఐసీయూ బెడ్లు లభ్యమున్నట్లు తెలిపారు. అన్ని తాలూకా కేంద్రాల్లో ఆక్సిజన్ ఉత్పాదక యూనిట్లు కార్యం నిర్వహిస్తున్నాయని చెప్పారు. ప్రస్తుతం రూపాంతరం చెందిన కోవిడ్ జేఎన్-1 కేసులు పెరిగిపోతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వపు మార్గదర్శ కాలు తప్పనిసరిగా జిల్లాలో పాటించేందుకు అవసరమైన చర్యలు తీసుకు న్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటివరకు ఎటువంటి కోవిడ్ కేసులు నమో దు కాలేదని సభకు తెలిపారు. జలుబు, దగ్గు, జ్వరం, శ్వాసకోశ ఇబ్బందులు గల కేసులు వస్తే అటువంటి వారికి తొలుత కోవిడ్ పరీక్షలు నిర్వహించి నెగిటివ్‌గా తేలితే చికిత్స కల్పించి పంపాలని చెప్పారు. ఈనెల 24వ తేదీ నుంచి ముందు జాగ్రత్త చర్యగా ఆర్‌టీపీసీఆర్, ల్యాట్ విధానాల కోవిడ్ టెస్టులు చేస్తున్నట్లు, ఇప్ప టివరకు 906 పరీక్షలు జరిపి నట్లు, ఇప్పటివరకు మొత్తం కోవిడ్ 17 కేసులు నమోదైనట్లు, అందులో కోలుకున్న వారు 04 మంది కాగా, ప్రస్తుతం చికిత్స పొందుతున్న వారు 13 మంది ఉన్నారని చెప్పారు. జిల్లాలోని అన్ని ఆస్పత్రుల్లో అవసరమైన ఔషధాలు నిల్వ చేసు కున్నట్లు చెప్పారు. వైద్యులు, సిబ్బందికి, కోవిడ్ రోగులకు చికిత్స విధానంపై శిక్షణ ఇచ్చినట్లు, సార్వజనికులకు కూడా అవసరమైన జాగృతిని కల్పించే దిశలో చర్యలు తీసుకున్నట్లు సభకు తెలిపారు. జిల్లాధికారి ప్రశాం త్‌కుమార్ మిశ్రా మాట్లాడుతూ 60 సంవత్సరాలకు పైబడిన వారు, గర్భిణులు, షుగర్ వ్యాధిగ్రస్తులు, కేన్సర్ రోగులు, కోవిడ్ వైరస్‌కు గురిగా కుండా సార్వజనిక స్థలాల్లో, ఆస్పత్రుల్లో వచ్చే సందర్భంలో తప్పనిసరిగా మాస్క్‌లు ధరించేలా చూడాలని, పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని, వైరస్ కేసులు బయటపడితే ఏడు రోజులపాటు ప్రత్యేకంగా హోం క్వారంటైన్‌లో ఉండి చికిత్స తీసుకోవాలని, ఎటువంటి భయాందోళన అవసరం లేదని చెప్పారు. సభలో ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి, జెడ్పీ సీఈఓ రాహుల్ శరణప్ప సంకనూరు, జిల్లా ఎస్పీ రంజిత్‌కుమార్‌బండారు, జిల్లా సర్జన్ డా.రంగారెడ్డి, విమ్స్ డైరెక్టర్ డా.గంగాధర్‌గౌడ్, విమ్స్ పాలనాధికారి సిద్ధరామేశ్వర్, జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

సభలో ప్రసంగిస్తున్న జిల్లా మంత్రి బి.నాగేంద్ర

నగర స్వచ్ఛతకు పౌర కార్మికుల పాత్ర అత్యావశ్యకం
- మహానగరపాలికె 132 నూతన పౌర కార్మికులకు నియామక ఆదేశ పత్రాలు వితరణ చేసిన మంత్రి బి.నాగేంద్ర

బళ్లారి, డిసెంబర్31, ప్రభాతవార్త; బళ్లారి నగరంలో స్వచ్ఛత కార్యం నిరంతర యజ్ఞం మాదిరిగా ఉంటుందని, నగర సుందరీకరణలో పౌర కార్మికుల పాత్ర అత్యావశ్యకమని రాష్ట్ర యువసబలీకరణ, క్రీడాశాఖ మంత్రి, బళ్లారి జిల్లా ఇన్‌చార్జి మంత్రి బి.నాగేంద్ర తెలిపారు. మహానగరపాలికె కార్యాలయంలో శనివారంనాడు నూతనంగా నియమించిన 132 పౌర కార్మికులకు నియామక ఆదేశపత్రాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. పెరుగుతున్న జన సంఖ్యతో బళ్లారి నగరం కూడా విస్తృతంగా అభివృద్ధి చెందుతుందని, నగరాన్ని స్వచ్ఛతతో సుందరంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా పౌర కార్మికుల్ని నియమించింది. నగరపాలికెలో వీరంతా కర్తవ్యం నిర్వహించాలని చెప్పారు. ప్రస్తుతం నగరపాలికెలో 341 మంది పారిశుద్ధ్య కార్మికులు కార్యం నిర్వహిస్తుండగా మొదటిదశలో భాగంగా 132 మంది పౌర కార్మికులను రెగ్యులర్ చేస్తూ నియామక ఆదేశ పత్రాలు వితరణ చేస్తున్నట్లు చెప్పారు. దీంతో ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించడంతోపాటు ఉద్యగభద్రతతో ప్రభుత్వ సౌలభ్యాలు పౌర కార్మికులకు లభిస్తాయని చెప్పారు. రెండో దఫాలో మిగిలిన పాలికె వాహన డ్రైవర్‌లు, పౌర కార్మికులకు కూడా నియామక ఆదేశ పత్రాలు పంపిణీ చేయడం జరుగు తుందన్నారు. పౌర కార్మికులందరూ తమ విధి నిర్వహణలో భాగంగా ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ వహించాలని తరచూ ఆరోగ్య పరీక్షలు జరిపించుకొని తగినరీతిలో చికిత్స పొందాలని చెప్పారు. పౌర కార్మికులు ఎన్నో రోజుల కోరిక నేడు తీరిందని, మున్ముందు మిగిలిన కార్మికులకు కూడా రెగ్యులర్ నియామక ఆదేశ పత్రాలు అందజేస్తామని చెప్పారు. ఈ సందర్భంలో స్థానిక ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి, మహానగరపాలికె కమిషనర్ జి.ఖలీల్‌సాబ్, వక్ఫ్ మండలి అధ్యక్షుడు హుమయూన్‌ఖాన్, పాలికె స్టాండింగ్ కమిటీ అధ్యక్షులు, సభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నూతన పౌర కార్మికులకు ని యామక ఆదేశ పత్రాలు అంద జేస్తున్న జిల్లా మంత్రి బి.నాగేంద్ర, ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డిలు

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జెడ్‌పిటిసి భోగాతి

యల్లనూరు, డిసెంబర్ 31 ప్రభాతవార్త

యల్లనూరు మండల ప్రజలకు, అధికారులకు, వైసిపి నాయకులు, కార్య కర్తలకు మండల జెడ్‌పిటిసి భోగాతి ప్రతాప్‌రెడ్డి 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలు సుఖశాంతులతో మెలగాలన్నారు. ఈ ఏడాది పాడిపం టలతో సుభిక్షంగా వుండాలని ఆయన ఆకాంక్షించారు.

భోగాతి ప్రతాప్‌రెడ్డి

29వ రోజుకు చేరిన మాలదారులకు భిక్ష

మాలదారులకు భిక్ష వడ్డిస్తున్న దృశ్యం

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త

పట్టణంలోని శివాలయం రోడ్డులో వెలసిన శ్రీఅయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప స్వామి, శివమాల దారులకు వైకాపా రాష్ట్ర కార్యదర్శి రమే ష్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపడుతున్న భిక్ష కార్యక్రమం ఆదివారం 29వ రోజుకు చేరుకుంది. కార్తీకమాసం పురస్కరించుకుని శివమాల, అయ్యప్పస్వామి మాల ధరించిన మాలదారులకు రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి ఏటా భిక్ష కార్యక్రమం కొనసాగుతోంది. ఈ సందర్భంగా నిర్వహించిన బిక్షలో హాజరైన వం దలాది మంది మాలదారులకు రమేష్‌రెడ్డి స్వయంగా భోజనం వడ్డించారు.

కొత్త సంవత్సరంలో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

యల్లనూరు, డిసెంబర్ 31 ప్రభాతవార్త

కొత్త సంవత్సరంలో ప్రజలందరు సుఖసంతోషాలతో వుండాలని మండల తహశీల్దార్ సుమతి పేర్కొన్నారు. మండల ప్రజలకు ఆమె 2024 నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ కొత్త సంవత్సరమంతా ప్రజలు సుఖశాంతులతో ఆనందంగా వుండాలని ఆకాక్షించారు.

తహశీల్దార్ సుమతి

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బిజెపి మండల అధ్యక్షులు

అమడగూరు, డిసెంబర్ 31 ప్రభాతవార్త

అమడగూరు మండల ప్రజలకు, అధికారులు, ప్రజాప్రతినిధులకు, బిజెపి మండల నాయకులు, కార్యకర్తలకు బిజెపి మండల అధ్యక్షులు ఇందుకూరి సురేందర్‌రెడ్డి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2024 నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ప్రతి ఒక్కరి ఆకాంక్షలు నెరవేరాలని, నూతన సంవత్సరంలో ప్రజలు అందరూ ఆయురారోగ్యాలు సకల సంపదలు కలగాలని ఆయన ఆకాంక్షించారు.

ఇందుకూరి సురేందర్‌రెడ్డి

ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబించేదే 'వార్త'

'వార్త' కాలమానిని-2024ను ఆవిష్కరించిన సీపీ రమణారెడ్డి

తాడిపత్రి, డిసెంబరు31,ప్రభాతవార్తః ప్రజాస్వామ్యానికి నాలుగవ ఆస్థిగా పేర్కొనే ప్రసార మాధ్య మాలు ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబించాలని, అలాంటిదే వార్త అని స్వచ్ఛంద సేవకులు సీపీ రమణారెడ్డి పేర్కొన్నారు. రాయలచెరువులోని రెడ్డి ఫామ్స్‌లో ఆదివారం ఆయన చేతుల మీదుగా 'వార్త' దినపత్రిక కాలమానిని -2024ను ఆవిష్కరించారు. ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యలను అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకొని పోయి పరిష్కరించడంలో 'వార్త' దినపత్రిక ముందుండాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. 'వార్త' దినపత్రిక యాజమాన్యం, సంపాదకీయ, ఉప సంపాదకీయ బృందం, విలేకరుల బృందం 2024లో మరింత ఎక్కువగా ప్రజాభిమానాన్ని చూరగొ నాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో వార్త విలేకరి షబ్బీర్‌బాషా, బాలిరెడ్డి, సిద్దారెడ్డి, జబ్బార్, ప్రసాద్, పక్కీరప్ప తదితరులు పాల్గొన్నారు.

బాగా పని చేస్తున్నారు..
- ఇదే స్ఫూర్తితో ముందుకెళ్లాలి
- సమిష్టిగా పనిచేసి సవాళ్లను అధిగమించాలి
- పోలీస్‌శాఖలో ఎస్పీ ఎ ంతో కీలకమైంది..
- కొత్త సంవత్సరంలో అందరూ ఆరోగ్యాలతో ఉండాలి - జిల్లా ఎస్పీ ఎస్‌వి.మాధవరెడ్డి

పుట్టపర్తి, డిసెంబర్ 31 ప్రభాతవార్త ప్రతినిధి

అందరూ బాగా పని చేశారు.. ఇదే స్ఫూర్తితో రాబోవు రోజుల్లో కూడా బాగా పని చేసి సవాళ్లను అధిగమించాలని జిల్లా ఎస్పీ ఎస్‌వి మాధవరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పోలీస్ స్పెషల్ బ్రాంచి సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషల్ బ్రాంచ్ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ.. పోలీస్‌శాఖలో స్పెషల్ బ్రాంచ్ ఎంతో కీలకమైందని ప్రమాదకరమైన సంఘటన విషయాలలో, ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ వాటిని తమ దృష్టికి తీసుకురాని ఎస్పీ సూచించారు. ముఖ్యమైన, సున్నితమైన సమాచార సేకరణతో స్పెషల్ బ్రాంచ్ ఎంతో విలువైందని, ఇందులో పనిచేస్తున్న సిబ్బంది అందరూ కూడా ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ, నిరంతరం మీరు విధులు నిర్వహిస్తున్న ప్రాంతాలలోనే సంచరిస్తూ, స్థానిక ప్రజానీకం ఇతర అవకాశాల ద్వారా పక్క సమాచారాన్ని సేకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు జిల్లా అదనపు ఎస్‌పిఎన్ విష్ణు, స్పెషల్ బ్రాంచ్ సిఐ రవీంద్రారెడ్డి, పుట్టపర్తి సిఐ కొండారెడ్డి, ఎస్సి ఎస్ఐ ప్రదీప్, కొత్తచెరువు, బుక్కపట్నం ఎస్ఐలు సురేష్, నరసింహులు జిల్లా స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది అందరూ హాజరయ్యారు.

.మళ్లీ జగనే రావాలని ప్రజలంతా కోరుకుంటున్నారు
- సీనియర్ న్యాయవాది పేరూరు కురుబ నాగిరెడ్డి

అనంతపురం,
డిసెంబర్ 31 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్ర ముఖ్యమంత్రిగా మళ్లీ జగనే కావాలని రాష్ట్ర ప్రజలంతా కోరుకుం టున్నారని వైసీపీ సీనియర్ నాయకులు సీనియర్ న్యాయవాది, పేరూరు కురుబ నాగిరెడ్డి చెప్పారు. అనంతపురంలో ఆయన మీడియాతో మాట్లా డుతూ.. పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలతోపాటు ఇవ్వని హామీలను కూడా నెరవేర్చిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. ప్రతి వర్గానికి ప్రతి ప్రభుత్వ ఉద్యో గికి కావలసిన అన్ని సంక్షేమ వసతులను సమకూరుస్తున్నాడని గుర్తు చేసు కున్నారు. వైనాట్ 175 అన్న విషయంలో వందకు వందశాతం వైసీపీ ప్రభు త్వం విజయం సాధిస్తుందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి రోజురోజుకు పెరుగు తోందన్నారు. రైతులకు రైతు భరోసా ప్రజలకు అందుబాటులో సచివాల యాలు ఆరోగ్య నిమిత్తం వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్‌లు ఇలా అనేక కార్యక్రమా లను చేపట్టి ప్రజల గుండెల్లో జగన్‌మోహన్‌రెడ్డి నిలిచిపోయారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ వైసీపీ ప్రభుత్వానికి పట్టం కట్టి జగన్ మోహన్‌రెడ్డిని, ముఖ్యమంత్రిగా ప్రజలు గెలిపిస్తారని సీనియర్ న్యాయవాది పేరూరు కురుబ నాగిరెడ్డి చెప్పారు.

మాట్లాడుతున్న నాగిరెడ్డి

రూ.6891.82 కోట్లతో జిల్లా వార్షిక రుణప్రణాళిక విడుదల

2024-25 సంవత్సరపు వార్షిక రుణ ప్రణాళికను విడుదల చేస్తున్న బళ్లారి జెడ్పీ సీఈఓ రాహుల్‌శరణప్ప సంకనూరు

బళ్లారి, డిసెంబర్31, ప్రభాతవార్త; జిల్లా పంచాయతీ సభా భవనంలో జరిగిన జిల్లా సమన్వయసమితి సభలో 2024 -25 సంవత్సరానికి సంబంధించి వార్షిక రుణ ప్రణాళికను జెడ్పీ సీఈఓ రాహుల్‌శరణప్ప సంకనూరు విడుదల చేశారు. నాబార్డ్ జిల్లా అభివృద్ధి మేనేజర్ ఆర్.ఎస్. యువరాజ్‌కుమార్ మాట్లాడుతూ వ్యవ సాయ రుణాలకు రూ.2551. 58 కోట్లు, దీర్ఘకాలిక వ్యవసాయ రుణాలకు రూ.1038.79 కోట్లు కా గా, వ్యవసాయ సంబంధిత, మౌలిక సౌకర్యాలకు రూ.75.78 కోట్లు, వ్యవసాయ ఆధారిత కార్యకలాపాలకు రూ.250.18 కోట్లు కలిపి మొత్తం జిల్లా వ్యవసాయ రంగానికి రూ.3916.33 కోట్లతో 2024-25 సంవ త్సరపు వార్షిక రుణ ప్రణాళికను రూపొందించినట్లు చెప్పారు. మైక్రో, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు రూ.2661.38 కోట్లు, ఎగుమతులకు రూ. 25.60 కోట్లు, విద్యారంగానికి రూ.56.70 కోట్లు, వసతి సౌకర్యానికి రూ.119.60 కోట్లు, నవీకరిం చాల్సిన శక్తికి రూ.3.04 కోట్లు, సామాజిక మౌలిక సౌకర్యాలకు రూ.1347 కోట్లు, ఇతర కార్యకలాపాలకు రూ.95.70 కోట్లు కేటాయించినట్లు, మొత్తం ప్రాధాన్యతా రంగానికి రూ.6891.82 కోట్లు కేటాయించినట్లు వివరించారు. ఈ సందర్భంలో ఆర్‌బీఐకి చెందిన ఎల్‌డీఓఎం పాటక్, జిల్లా లీడ్‌బ్యాంకు మేనేజర్ సోమన్నగౌడ ఐనాపుర, వివిధ జాతీయ బ్యాంకులు, గ్రామీణ బ్యాంకుల అధికారులు సభలో పాల్గొన్నారు.

స్రీ కనకదుర్గమ్మ దేవస్థానం హుండీ లెక్కింపు.... రూ.63.49 లక్షలు ఆదాయం

శ్రీ కనకదుర్గమ్మ గుడిలో హుండీ నుంచి తీసిన కానుకలు లెక్కిస్తున్నప్పటి దృశ్యం

బళ్లారి, డిసెంబర్31, ప్రభాతవార్త; నగర ప్రజల ఆరాధ్యదైవం శ్రీ కనకదుర్గ మ్మ దేవస్థానం హుండీ లెక్కింపు కార్యం జరగగా, సుమారు రూ.63,49, 235 నగదు ఆదాయంగా లభించింది. 2023 ఆగస్టు 16వ తేదీ నుంచి డిసెంబర్ 29వ తేదీ వరకు దేవస్థానం గర్భగుడిలో ఏర్పాటు చేసిన 4 హుండీలను తెరిచి, అం దులో పోగైన నగదు, భక్తులు వేసిన కానుకలు లెక్కింపు కార్యం దేవ స్థానం ప్రాంగణంలో జరిగినట్లు హిందూ ధార్మిక దత్తిశాఖ అసిస్టెంట్ కమిషనర్ హెచ్.గంగాధర్ తెలిపారు. ఈ సందర్భంలో దేవస్థానం ఈఓ హనుమ ంతప్ప, ప్రధాన ధర్మకర్త టి.ఎం. రాజశేఖర్, పార్వతీనగర్ కెజీబీ బ్యాంకు మేనేజర్ రామలింగప్ప, గాంధీనగర్ పోలీస్‌స్టేషన్ పోలీసు అధికారి ప్రవీణ్ కుమార్‌ల నేతృత్వంలో దేవస్థానం హుండీ లెక్కింపు జరిగింది.

ఆశల పల్లకిలో నేతలు

మొదటిపేజి తరువాయి...నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి ప్రముఖంగా వినిపిస్తోంది. ఈ స్థానంలో టిడిపి తరుపున అనంతపురం అర్బన్ బ్యాంకు అధ్యక్షులు జెఎల్.మురళీ, మాజీ రాజ్యసభ సభ్యుడు సైపుల్లా కుమారుడు కెఎం జకీవుల్లా, టిడిపి మైనార్టీ సెల్ నాయకులు సాలర్‌బాషా, అడ్వకేట్ ఆదెప్ప తదితర పేర్లు ప్రచారంలో ఉన్నాయి. ఉరవకొండ స్థానానికి టిడిపి సిట్టింగ్ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ పేరు ఖరారైనట్లే. ఇక్కడ ఆయనే ఎన్నికల గోదాములోకి దిగనున్నారు. రాయదుర్గం అసెంబ్లీ స్థానానికి టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేరు ఖరారైనట్లే. ఇక్కడ మరో ఇద్దరి పేర్లు వినిపిస్తున్నప్పటికీ కాలవ శ్రీనివాసులు పేరే అధిష్టాన వర్గం ప్రకటించే ఛాన్స్ ఉంది. ఆ నియోజకవర్గానికి చెందిన ఇద్దరు టిడిపి నాయకులు ఆశల పల్లకిలో ఉంటూ వారి ప్రయత్నాలు వీడటం లేదు. కళ్యాణదుర్గం శాసనసభ స్థానానికి టిడిపి టికెట్ ఎవరికి ఇస్తారన్నది సస్పెన్స్‌గా ఉంది. పార్టీ కోసం పని చేసిన వారికి ఇస్తారా.. ఇతరులు వచ్చి గద్దలా తన్నుకుపోతారా అన్నది చర్చనీయాంశంగా మారింది. టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఉమా మహేశ్వర్‌నాయుడు, మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయ చౌదరి కుటుంబం ఈ స్థానం టికెట్టు కోసం నువ్వా నేనా అన్న రీతిలో పోటీ పడుతున్నారు. ఇద్దరు జనం వద్దకెళ్తున్నారు. ఈ స్థానంలో మరో ఇద్దరు కొత్తవారి పేర్లు వినిపిస్తున్నాయి. ఆర్థికంగా బలమున్న ఓ కన్‌స్ట్రక్షన్ అధినేత పేరు కూడా ఇక్కడ వినిపిస్తోంది. కదిరి శాసనసభ స్థానంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ పేరు దాదాపు ఖరారైనట్లే. టికెట్లు ప్రకటించడమే ఆలస్యం. పుట్టపర్తి శాసనసభ స్థానంలో మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పేరు దాదాపు ఖరారైట్లే. ఇక్కడ ఇద్దరు ముగ్గురు టీడీపీ బీసి నాయకులు ముఖ్యంగా వడ్లెర్ల సామాజిక వర్గం వారు టికెట్లు ఆశిస్తున్నారు. మడకశిర శాసన సభ స్థానానికి ముగ్గురు నలుగురు పేర్లు పరిశీలనలో ఉన్నప్పటికీ టికెట్లు ఎవరికి ఇస్తారన్నది సస్పెన్స్‌గా ఉంది. మాజీ ఎమ్మెల్సీ మడకశిర టిడిపి నాయకుడు గుండుమల తిప్పేస్వామి ప్రతిపాదించిన వారికి అక్కడ టిడిపి టికెట్టు దక్కే అవకాశం ఉంది. పెనుకొండ శాసనసభ స్థానానికి మాజీ ఎమ్మెల్యే బికె.పార్థసారధి టిడిపి మహిళా నాయకురాలు సబితమ్మ నువ్వా నేనా అన్న రీతిలో పోటీ పడుతున్నారు. నిత్యం జనంలో ఉంటూ టికెట్టు కోసం పోరాడుతున్నారు. ఈ ఇద్దరిలో ఒకరికి అసెంబ్లీ టికెట్టు ఇస్తే మరొకరిని హిందూపురం ఎంపి స్థానానికి పంపే అవకాశం కూడా ఉంది. ధర్మవరం స్థానానికి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ గంపెడు ఆశ పెట్టుకున్నారు. అదే సమయంలో మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ కూడా టిడిపి టికెట్టు కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. పరిటాల శ్రీరామ్ టికెట్టు తమకే అని చెప్పారని అందువల్లనే పార్టీ కార్యక్రమాలు చేస్తున్నానని తన సన్నిహితులతో చెబుతున్నారు. టిడిపి అధినేత చంద్రబాబునాయుడుతో తమకు మంచి సంబంధాలు ఉన్నాయని, తమకే టికెట్టు దక్కుతుందని గోనుగుంట్ల కూడా తన సన్నిహితుల వద్ద చెబుతూ వెయిట్ అండ్‌సి అంటూ దాటవేస్తున్నారు. హిందూపురం శాసన సభ స్థానానికి సిట్టింగ్ ఎమ్మెల్యే బాలకృష్ణపేరు దాదాపు ఖరారైట్లే. రాప్తాడు శాసనసభ స్థానానికి మాజీ మంత్రి పరిటాల సునీత పేరు దాదాపు ఖరారైట్లే. ఇప్పటికే నియోజకవర్గంలో పరిటాల సునీత చురుగ్గా పర్యటిస్తున్నారు. ధర్మ

వలసలతో వైకాపా ఖాళీ...కాలవ

మడేనహళ్ళిలో పార్టీ శ్రేణులతో కాలవ

గోడ పత్రికలు ఆవిష్కరిస్తున్న కాలవ

పార్టీ కండవా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న కాలవ

డి.హిరేహాళ్ డిసెంబరు 31 ప్రభాతవార్త

వైకాపా నుండి తెదేపాకు వలసలు ప్రారంభమయ్యాయని వైకాపా ఖాళీతో గడ్దెదిగక తప్పదని మాజీ మంత్రి, తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యులు తెలిపారు. ఆదివారం డి.హిరేహాళ్ లింగమన హళ్ళి, మడేనహళ్ళి గ్రామాల్లో మండల కన్వీనర్ హనుమంతరెడ్డి ఆధ్వర్య ంలో జరిగిన భవిష్యత్తుకు గ్యారెంటి-ఇది బాబు గ్యారెంటి కార్యక్రమంలో తెదేపా జిల్లా అధ్యక్షుడు నాళ్ళి రాజుతో కలసి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో ఆయన పార్టీ శ్రేణులతో కలసి ఇంటింటికి తిరిగి సంక్షేమం-అభివృద్ధి విషయంమై వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో తెదేపాకు అండగా నిలిచి చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా ఎన్నుకుంటే చెప్పిన హామీలు నెరవేరుస్తు ఎ.పి.ని అభివృద్ధికి బాటన పయనింపచేస్తారని వివరించారు. ప్రస్తుత ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో సంక్షేమం -అభివృద్ధి పడకేయడంతో రాష్ట్రం అన్నిరంగాలందు వెనకబడిందని నేడు మన పిల్లలు ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాలకు తరలివెళ్తున్న పరిస్థితులు నెలకొన్నాయని కాలవ ప్రభుత్వం పాలనపై విమర్శలు గుప్పించారు. రాష్ట్రాభివృద్ధి, పిల్ల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకుని చంద్రబాబుతోనే ఇది సాధ్యమని గ్రహించి నేడు రాష్ట్ర మంతట ప్రజలు వైకాపాను వీడి తెదేపాలో చేరుతున్నారని కాలవ చెప్పారు. సుపరిపాలన చంద్రబాబుతోనే సాధ్యమని ఆలోచించిన వారు తెదేపాకు అండగా నిలుస్తున్నారని ఇప్పుడు జగన్ మానసిక పరిస్థితి, వైకాపా క్యాడర్ మానసిక పరిస్థితిపై అనుమానంతో కుటుంబాలు కుటుంబాలే వలసబాట పట్టారని ఇక వైకాపా దుకాణం గంప గుత్తుగా మూసు కోవాలని కాలవ ఎద్దేవా చేశారు. జగన్ రెడ్డికి అందరు దూరమయ్యారని ఆయనకు ఓటమే మిగిలిందని ఎన్నికల్లో నిలచిన తరువాత బ్యాలెట్ ద్వారా పరాజయం లాంచనమని ఇక ఇంతకన్న పరాజయం ఏ నాయకుడికి ఉండదని అసలు పరాజయం ఎప్పుడో ప్రారంభమయిందని ఇక తుది ఘట్టం మిగిలిందని కాలవ జోశ్యం చెప్పారు.

వైకాపా నుండి 40 కుటుంబాలు తెదేపాలో : డి.హిరేహాళ్ మండలం లింగంపల్లిలో కె.కొమారప్ప, గవిసిద్ద తదితరుల ఆధ్వర్యంలో చిదానంద, శివరాజప్ప, యల్లప్ప, మలెప్ప, హెచ్.మలెన్న, కరే నాగరాజు, హెచ్.హు లగప్ప, కె.గవశిద్ద, సిద్దప్ప, కుమార్‌రాజు, తిమ్మప్ప కుటుంబాలకు మాజీ మంత్రి కాలవ తెదేపా కండవాలు వేసి పార్టీలోకి ఆహ్వానించిరు. మండేన హళ్ళి గ్రామంలో మాజీ సర్పంచి హనుమంతు, మాజీ ఎంపీటీసీ సివలింగప్ప ఆధ్వర్యంలో బొగ్గుల లక్ష్మన్న, గుడ్డం మారెన్న, నరసింహులు, బొగ్గుల లింగన్న, పైఇంటి గంగన్న, తూర్పి ంటి నాగేంద్ర, మరో అయిదు కుటుంబాల వారిని కాలవ పార్టీలోకి ఆహ్వానించారు.

మండల పరిధిలోని హెచ్.ఎస్. తండ గ్రామానికి చెందిన నరసింగునాయక్, లక్ష్మనాయక్‌ల ఆధ్వర్యంలో వి.నాగునాయక్, డి.చంద్ర నాయక్, సిసునాయక్, తిప్పు నాయక్, వెంకటేష్‌నాయక్, స్వామి నాయక్, డి.నాగు నాయక్, గవిసిద్ద నాయక్, రఘునాయక్, ఉపేంద్రనాయక్ కుటుం బాలను మాజీ మంత్రి తెదేపాలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కన్వీనర్ చేతుల మీదుగా మాజీ మంత్రి కాలవ, పార్టీ శ్రేణులు మన కోసం మన శీనన్న కార్యక్రమంకు సంబందించిన గోడ పత్రికలను ఆవిష్కఇంచారు.

ఈ కార్యక్రమంలో ఎంపిటీసీలు గంగాధర, మొండి మల్లికార్జున, మాజీ ఎంపీపీ నాగళ్ళి పుష్పావతి, బూత్ కమిటి కన్వీనర్ పాటిల్ మోహన్‌రెడ్డి, మాజీ మండల కన్వీనర్లు అంగడి రాజశేఖర్, మాకాసి వెంకటేశులు, మాజీ ఎంపీటీసీలు వెంకటేశులు, పరందాముడు, తెదేపా నాయకులు నారాయణస్వామి, కల్యం తిప్పేస్వామి, కేశవమూర్తి, కె.తిప్పేస్వామి, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మెన్ రామాంజనేయులు, మాజీ సర్పంచిలు మల్లికార్జునగౌడు, మల్లికార్జునరెడ్డి, కె.సి.హనుమంతప్ప, తాయప్ప, బీబీఆర్, బీమరెడ్డి, బీమలింగప్ప, కనిగిరి, వెంకటేశులు, మాకాసి బసవరాజు, చన్నవీర, బీమేష్, మంజునాథ తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-2 మోడల్ పరీక్షలో ప్రతిభ కనబర్చిన వారికి మెటీరియల్స్

మెటీరియల్‌ను చూపుతున్న విద్యార్థులు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా వాల్మీకి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గ్రూప్-2 మోడల్ టెస్ట్ నిర్వహించి, అత్యుత్తమ ప్రతిభ క నబర్చిన మొదటి వంద మందికి మెటీరియల్ పంపిణీ చేయడం జరిగింది. మోడల్ టె స్టుకు దాదాపు 150 మంది హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. అనంతనగరంలోని స్థానిక పొట్టి శ్రీరాములు ఉన్నత పాఠశాలలో (మొదటిరోడ్డు)లో జరిగిన ఈ కార్యక్రమానికి వాల్మీకి నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున హాజరు కావడం జరిగింది. హాజరైన విద్యార్థులందరికీ మెటీరియల్ పంపిణీ చేయడం జరుగుతుందని నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ.. గ్రూప్-2లో వాల్మీకి విద్యార్థులు మంచి ప్రతిభను ప్రదర్శించి ఉన్నత స్థానానికి ఎదగాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి వాల్మీకి ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు డా. ఆర్‌సి. అక్కులప్ప అధ్యక్షత వహించగా మెటీరియల్ పంపిణీకి ఆర్థిక సహకారం అందించిన అంకె ముత్యాలన్న అమరావతి ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్, వాల్మీకి సీనియర్ ఉద్యోగులు రిటైర్డ్ సీఈ ఓ ఈశ్వరయ్య, ఎల్ఐసి డెవలప్‌మెంట్ ఆఫీసర్ నాగభూషణం, తిమ్మయ్య, జడ్పి చైర్మన్ భర్త నరసింహమూర్తి, వాల్మీకి సంక్షేమ సంఘం కార్యదర్శి చైతన్య కుమార్, కోశాధికారి పవన్‌కుమార్ సహాధ్యక్షులు, శ్రీనివాసులు, సంజీవ భాగ్యరాజ్, ఈశ్వర య్య, ఓబులేసు, కుమారస్వామి, శంకర్ నారాయణ, నారాయణస్వామి, రామాంజినేయులు,చిదం బరయ్య, దాదులూరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (అపస్) అనంతపురం, సత్యసాయి జిల్లా స్టిక్కర్ క్యాలెండర్ ఆవిష్కరణ

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అనంతపురం, సత్యసాయి జిల్లాల స్టిక్కర్ క్యాలెండర్‌ను శ్రీ సాయి అపోలో సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల వ్యవ స్థాపకులు డాక్టర్ జి.సుబ్బారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో దంత సమస్యల ట్రీట్‌మెంట్‌లో జిల్లాలో పేరు పొందిన డాక్టర్ జి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. శ్రీ సాయి అపోలో సూపర్ స్పెషాలిటీ దంత వైద్య శాలలో ఎంప్లాయ్ హెల్త్ స్కీమ్ సౌకర్యం కలదని, జిల్లాలో అధు నాతన దంత వైద్యశాల అని, అన్ని రకాల దంత సమస్యలకు చక్కని పరిష్కారం చూపబడునని ఉపాధ్యాయులు, ఉ ద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు దంత సమస్యలు ఉన్న ఎడల మా సేవలను వినియోగించుకోవాలని క ఓరడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (అపస్), టీం దంత వైద్య నిపుణులు డాక్టర్ జి.సుబ్బారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర గౌరవ సలహాదారు టి.వెంకటేశ్వర ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి బి.రాజే ంద్రప్రసాద్ సత్యసాయి జిల్లా గౌరవాధ్యక్షులు ఎం.భాస్కరయ్య, అనంతపురం జిల్లా అధ్యక్షురాలు జె.కళ్యాణి, ప్రధాన కార్యదర్శి ఇ.ఎర్రిస్వామి, ఉపాధ్యక్షులు హర్షవర్ధన్ శ్రీ సత్యసాయి జిల్లా ఉపాధ్యక్షులు పి.జి.రమేష్, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, వరదరాజులు, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది.

జరుట్ల రామలింగేశ్వరస్వామిను దర్శించుకున్న ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

- ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని పూజలు

జరుట్ల రామలింగేశ్వరస్వామిను దర్శించుకొంటున్న ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్

ఉరవకొండ,

డిసెంబర్ 31 ప్రభాతవార్త

వజ్రకరూరు మండల పరిధిలోని జరుట్ల రాంపురం గ్రామంలో వెలసిన జరుట్ల రామలింగేశ్వరస్వామిను ఆదివారం ఉరవకొండ ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ దర్శిం చుకున్నారు. టీడీపీ మండల నాయకులతో కలిసి ఉదయం ఎమ్మెల్యే ఆలయానికి చేరుకోగా అర్చకులు సాంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని కోరుకొంటూ జరుట్ల రామలింగేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించగా అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలు ఆయనకు అందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ నూతేటి వెంకటేష్ తదితరులు ఆయన వెంట ఉన్నారు.

ఉత్తమ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు

విద్యార్థులకు అందజేసిన పతకం

మడకశిర డిసెంబర్ 31 ప్రభాతవార్త; కర్నాటక తుమకూరు జిల్లా శిరా పట్టణంలోని శ్రీపూనం ఇంగ్లీషు మీడియం పాఠశాలలో సంస్థ ఛైర్మన్ శ్రీమతి శ్రీ బి.రత్న గోవిందప్ప ఆధ్వర్యంలో శనివారం రాత్రి జరిగిన శ్రీపూనం ఇంగ్లీషు మీడి యం పాఠశాల వార్షికోత్సంలో 2022-2023 లో మంచి మార్కులతో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు పథకాలను ఇచ్చి ఘనంగా సన్మానించారు. విద్యార్థులను కర్నాటక ప్రభుత్వ ప్రత్యేక ప్రతిని ధులతో బంగారు పథకాలను అందించారు. నిరీక్ష 625కు గాను 604 మార్కులు, పూజ 625కు గాను 601 మార్కులు సాధించారు.రాజేష్ 625 కుగాను 619 మార్కులు సాధించి 6వ స్థానంలో నిలిచారు. ఇంకను అత్యధిక మార్కులు సాధించిన 12 మంది విధ్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రిన్సిపల్ డిసౌజా పాఠశాల నివేదికను చదవగా, ఉపాధ్యాయురాలు రాధా మణి ప్రారంభోపన్యాసం చేశారు. పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలు నృత్యాలు అందరిని మంత్ర ముగ్ధులను చేశాయి. ఈ కార్యక్ర మంలో యోగా గురువులు సాయి బాబా, కొత్త వార్డు 9వ నగరసభ సభ్యుడు ఎం.కిష్టప్ప, డివై ఎస్పీ బికె.శేఖర్, ఇన్స్‌పెక్టర్ మంజేగౌడ, ఎస్పీ రాజన్న, విజయకొప్పర్, సంస్థ కార్యదర్శి శ్రీమతి శ్రీ బి.రత్నగోవిందు, కోశాధికారి బిజి.స్వామి,డాక్టర్ గోవిందప్ప, ఉపాధ్యాయులు అనుపమ, సంజయ్ కుమార్, నేత్రావతి డాన్స్ క్లబ్‌కు చెందిన చందన్ మాంతేష్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు - ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

శింగనమల,

డిసెంబర్ 31 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనలో అన్ని విషయాల్లోప్రజలకు మంచి జరగాలని కోరుకుంటు న్నామని ప్రతి యేడాది లాగే ఈ సారి కూడా నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పేందుకు వచ్చే వారు బొకేలు స్వీట్లు తీసుకురాకుండా అందుకు బదులుగా పర్యవరణానికి మేలు చేసే రావి, జివ్వి, మేడి మొక్కలు తీసుకురావాల్సిందిగా ఎమ్మెల్యే జొన్నల గడ్డ పద్మావతి పేర్కొన్నారు. ఆదివారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేస్తూ నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా అప్పస్మా ఆధ్వర్యంలో 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా అప్పస్మా అధ్యక్షులు కుసుమ పుల్లారెడ్డి అధ్యక్షతన రాష్ట్ర అప్పస్మా ప్రధాన కార్యదర్శి తులసి విష్ణు ప్రసాద్, రాష్ట్ర చీఫ్ కోఆర్డినేటర్ రామిరెడ్డి, జిల్లా కార్య వర్గ సభ్యుల ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా విద్యా శాఖాధికారి నాగరాజు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు నాయుడు, రాష్ట్ర అప్పస్మా ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి, రాష్ట్ర కన్వీనర్ నాగరాజు, శ్రీనాథ్, జిల్లా కోశాధికారి ఇక్బాల్, శ్రీనాథ్, రవీంద్రరెడ్డి, రామచంద్రారెడ్డి, అన్వర్, నారాయణరెడ్డి, సుగుణాకర్, మధుసూధన్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, జలీల్, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

ఫైనల్ మ్యాచ్‌లలో రాప్తాడు బాలికల మరియు నార్పల బాలుర జట్లు విజయం

- కె.మధు ఆచారి,ఏడిసిఏ సెక్రటరీ

విజేతగా నిలచిన రాప్తాడు బాలికల జట్టు

విజేతగా నిలచిన నార్పల బాలుర జట్టు

అనంతపురం క్లాక్‌టవర్, డిసెంబర్ 31,ప్రభాతవార్త: ఆర్డిటి బి గ్రౌండ్ నందు అండర్ -16 బాలికల ఫైనల్ మ్యాచ్ నందు ఎస్ఎస్‌బిన్ వర్సెస్ రాప్తాడు జట్ల మధ్య జరిగింది, టాస్ గెలచి ఎస్ఎస్‌బిఎస్ బ్యాటింగ్ ఎంచుకుంది.30 ఓవర్లలో ఎస్ఎస్‌బిఎస్ 6 వికెట్లు కొల్పోయి 130 పరు గులు చేశారు. రాప్తాడు చేజింగ్‌లో 26.5 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 133 పరుగులు చేశారు.రాప్తాడు 8 వికెట్ల తేడాతో విజయం సాధియింది.మైన్ గ్రౌండ్ నందు బాలుర ఫైనల్ నార్పల వర్సెస్ రాప్తాడు టాస్ గెలచిన నార్పల బ్యాటింగ్ ఎంచుకుంది.30.4 ఓవర్లలో 10 వికెట్లు కోల్పోయి 130 పరుగులు చేశారు.రాప్తాడు 32.5 ఓవర్లలో 10 వికెట్లు కోల్పోయి 99 పరుగులు చేశారు.నార్పల 31 పరుగులతో విజయం సాధించింది.మ్యాన్ ఆఫ్‌ది సీరిస్ ఆర్.స్వాతిక్,బాలికల జట్లు ప్లేయర్ ఆఫ్ ది సీరిస్ చక్రిక,బెస్ట్ బాలికల బ్యాటర్ నేహ.బాలుర బెస్ట్ బ్యాటర్ ఎం,భువనేశ్వర్(గుత్తి),బెస్ట్ బాలికల బౌలర్ ఏ.మాన్విత.ముగింపే వేడుక కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏడిసిఏ కార్యదర్శి కె.మధు ఆచారి,ఏఎస్ఏ అపరేషన్ మేనేజర్ శ్రీదేవి, ఏఎస్ఏ గ్రాస్ రూట్ కోఆర్డినేటర్ జి.వంశీకృష్ణ.కోచ్‌లు పి.శర్మాస్ వలీ,కే.నరేస్,పి.మహేశ్వర్,ఆర్,కుమార్,ఆర్,ప్రవీణ్,డి.శివప్రసాద్,అంపైర్లు అక్కులన్న,వరపుత్ర,మహేష్,రాఘవ తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు

రాష్ట్రకార్మిక శాఖ మంత్రి, శ్రీ సత్యసాయి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గుమ్మనూరు జయరాం

పుట్టపర్తి, డిసెంబర్ 31 ప్రభాతవార్త

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి, శ్రీ సత్యసాయి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గుమ్మనూరు జయరాం రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఉప్పొంగి ఉత్సాహంతో ప్రతి ఒక్కరూ కొత్త ఏడాదికి స్వాగతం పలకాలన్నారు. కొత్త సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, ఆ వెలుగులు ఏడాదంతా ఉండాలని కోరుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రతి ఒక్క సంక్షేమ పథకాలను అర్హులైన లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సంక్షేమ పథకాలను ఉపయోగించుకునే ప్రతి ఒక్కరు ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. 2023 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2024 నూతన సంవత్సరానికి స్వాగతం పలకాలన్నారు. ప్రజలందరికీ ఆరోగ్యం, ఐశ్వర్యం, సకల సంపదలు, సుఖ సంతోషాలు చేకూరాలన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ఏపి హెచ్ఎంఏ క్యాలెండర్ ఆవిష్కరణ

ఏపి హెచ్ఎంఏ క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రధానోపాధ్యాయ సంఘం-2024 సంవత్సర డైరీ, హ్యాండ్‌బుక్, క్యాలెండర్‌ను జిల్లా విద్యాశాఖాధికారి వి.నాగరాజు ఆవిష్కరించారు. డైరీతోపాటు ప్రధానోపాధ్యాయులకు ఉపయోగమైన హ్యాండ్ బుక్, టేబుల్ కలెండర్లను ఉప విద్యా శాఖాధజ కారులు హెచ్.శ్రీదేవి, ఎం.శ్రీనివాసరావులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి ప్రధానోపాధ్యాయులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాల సాధనకు అందరూ కృషి చేసి జిల్లాను రాష్ట్రంలోనే మొదటి స్థాయిలో నిల పాలని కోరారు. అదే విధంగా విద్యాశాఖ ప్రతిష్టమైన కార్యక్రమాల అమలులో కూడా జిల్లాను ముందంజలో నిలపాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.జయరామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి యు.బాల మురళీకృష్ణ, జిల్లా సాద రణ పరీక్షా మండలి ఎం.పురుషోత్తం బాబు, కోశాధికారి వి.లింగా నాయక్, గౌరవ అధ్యక్షులు వి.ఎస్.భాస్కర నారా యణ, హెచ్ఎంలు సి.చంద్రమౌలి, కెవి. భాస్కర్‌రెడ్డి సూర్యనారాయణ, విజయసాయి తదితరులు పాల్గొన్నారు.

నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

న్యూతన క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా జిసిటిఏ ఆధ్వర్యంలో జిసిటీఏ ఆధ్వర్యంలో ఎస్‌కెయు విసి ప్రొఫెసర్ చింత సుధాకర్‌కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వారి చేతులు మీదుగా జిసిటిఏ రాష్ట్ర క్యాలెండర్‌ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా విసి అధ్యాపకులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు ముందుగా తెలపడం జరిగినది. జిపిటిఏ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కొనంకి శ్రీధర్ జిల్లాలోని ప్రిన్సిపాల్‌లకు, అధ్యాపకులకు, అధ్యాప కేతర సిబ్బందికి నూతన సంవత్సర, శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి జి.రాజశేఖర్, జిసిటిఏ జిల్లా కార్యదర్శి డాక్టర్ కొనంకి శ్రీధర్, ఆర్ట్స్ కళాశాల యూనిట్ అధ్యక్ష కార్యదర్శిలు యోగేశ్వ ర్‌నాయుడు, అచ్యుతానంద, ధర్మవం కళాశాల అధ్యక్షులు కిరణ్‌కు మార్ ఆర్ట్స్ కళాశాల సీనియ ర్ అధ్యాపకులు, విజయ్‌కుమార్, బాలాజీ నాయక్, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

మాట్లాడుతున్న విహెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి పెద్దన్న

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త

అనంతపురం ఉమ్మడి జిల్లాలతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎస్ఏలో పని చేస్తున్న ఉద్యోగులకు ప్రభుత్వం పని భారం పెంచిందని ఆ పని భారాన్ని తగ్గట్టుగా వేతనాలు పెంచకపోవడంతో వారు మనోవేదనకు గురవుతున్నారని కష్టానికి తగ్గ ఫలితం లేకపోవడంతో వారు గత వారం రోజుల నుంచి దీక్షలు కొనసాగిస్తున్నారని ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అన్ని సంక్షేమ పథకాలతోపాటు జగనన్న గోరు ముద్దలు నాడు నేడు ఇలాంటి ఎన్నో కార్యక్రమాలలో వీరి కష్టం స్పష్టంగా కళ్లకు కనిపిస్తూ ఉందని అటువంటి ఎస్ఎస్ఏ ఉద్యోగుల పట్ల ప్రభుత్వవం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైంది కాదని తక్షణమే వారి డిమాండ్స్ ఏవైతే ఉన్నాయో వాటి అన్నింటిని పరిష్కరించాలని విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రాయలసీమ బలిజ మహా సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

అనంతపురం ఓల్డ్‌టౌన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త

రాయలసీమ బలిజ మహా సంఘం 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఆదివారం అనంతపురం నగరంలోని శ్రీనివాసనగర్‌లో వున్న బాలాజీ ప్రార్థనా మందిరంలో ఏర్పాటు చేసిన ఆవిష్కరణ కార్యక్రమానికి నగర డిప్యూటి మేయర్ వాసంతి సాహిత్యతో పాటు సంఘం నూతన అధ్యక్షునిగా ఎన్నికైన మున్నా నగర్ శంకరయ్య, గౌరవాధ్యక్షులు బళ్లారి వెంకటరాముడు ముఖ్యఅతిథులుగా హాజరై క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సంవత్సరం ప్రతి ఒక్కరికి సుఖసంతోషాలు ఆయురారోగ్యాలు తీసుకరావాలని ఆకాంక్షించారు. బలిజలంతా సంఘటితంగా ఒకటిగా నిలిచి రాజ్యాధికారాన్ని సాధించాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ బలిజ మహా సంఘం యువజన అధ్యక్షులు మున్నానగర్ రమేష్, మహిళా సంఘం అధ్యక్షులు గాజుల పద్మజ, సంఘం కార్యదర్శి విజయ భాస్కర్, కోశాధికారి కోనేటి సాయిప్రసాద్, మాజీ అధ్యక్షులు పామురాయి వెంకటేష్, చలపతి, నాగేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఎంఈఓ-I సంఘం జిల్లా కార్యవర్గదం ఎన్నిక

మస్తాన్

ఓబుళపతి

శ్రీదేవి

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త

ఎంఈఓ-1 అసోషియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సంఘం సమావేశం ఆదివారం నగరంలో జరిగింది. ఈ సమావేశంలో అనంతపురం జిల్లా నతూన కార్య వర్గమును ఎంపిక చేసుకోవడం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు సింహాచలం ఆదేశాల మేరకు రాష్ట్రప్రధాన కార్యదర్శి రవినాయక్ ఆధ్వర్యంలో నూతన జిల్లా కార్య వర్గమును ఎంపిక చేసుకోవడం జరిగింది. అనంతపురం జిల్లా అధ్యక్షులుగా మస్తాన్ రావు, జిల్లా ప్రధానకార్యదర్శిగా ఓబులపతి, జిల్లా ట్రెజరర్‌గా శ్రీదేవి, జిల్లా వర్కింగ్‌ప్రెసిడెంట్‌గా నరసింహారెడ్డి, రాష్ట్ర ప్రతినిధులుగా కాశప్ప, జి.రాముడులు ఎన్నికయ్యారు. ఎంపికైన నూతన క్యావర్గంకు రాష్ట్ర అధ్యక్షులు సామల సింహాచలం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయక్ శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

రాష్ట్రకార్మిక శాఖ మంత్రి, శ్రీ సత్యసాయి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గుమ్మనూరు జయరాం

పుట్టపర్తి, డిసెంబర్ 31 ప్రభాతవార్త

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి, శ్రీ సత్యసాయి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గుమ్మనూరు జయరాం రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఉప్పొంగి ఉత్సాహంతో ప్రతి ఒక్కరూ కొత్త ఏడాదికి స్వాగతం పలకాలన్నారు. కొత్త సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, ఆ వెలుగులు ఏడాదంతా ఉండాలని కోరుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రతి ఒక్క సంక్షేమ పథకాలను అర్హులైన లబ్దిదారులు సద్వినియో